## పసిడి ప్రియులకు షాక్..

గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత అంతగా దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పసిడి ధరలు పరుగులు పెడుతున్న విషయం తెలిసిందే.. నెల క్రితం లక్ష మార్కు దాటేసిన బంగారం ధరలు.. ఆ తర్వాత అంతగా దూకుడు కొనసాగించలేదు. ఆ తర్వాత ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చాయి.. ఈ క్రమంలోనే మంగళవారం తగ్గిన బంగారం ధరలు.. బుధవారం భారీగా పెరిగాయి.. ఒక్కరోజే పసిడి ధర దాదాపుగా రూ.2400 పెరిగింది. లక్ష మార్కు దాటిన తర్వాత.. నెల వ్యవధిలో ధరలు ఇంతలా పెరగడం ఇదే మొదటిసారి.. బుధవారం బులియన్ మార్కెట్ ప్రకారం..24 క్యారెట్ల పసిడి ధర పది గ్రాములపై రూ.2400 మేర ధర పెరిగి



ప్రభాత

www.suryaa.news

# సూర్య

తెలుగు జాతీయ దిన పత్రిక

వెల రూ.5/ - పేజీలు : 8 శుక్రవారం 23 మే 2025 సంపుటి: 01, సంచిక : 20



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD






# రగులుతున్న రాజకీయం..!

- కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారుతోంది
- ఈ నోటీసులతో తెలంగాణలో రాజకీయం మరింత వేడెక్కింది.
- బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది
- దీనిపై కాంగ్రెస్ కూడా ఘాటుగా స్పందిస్తోంది
- అసలు వచ్చే ఎన్నికల్లో పొత్తు పెట్టుకునేదే బీఆర్ఎస్, బీజేపీ అంటూ ఘాటు వ్యాఖ్యలు

సూర్య హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్, హరీష్‌రావు, ఈటల రాజేందర్‌కు నోటీసులు జారీ చేయడం సంచలనంగా మారుతోంది. ఈ నోటీసులతో తెలంగాణలో రాజకీయం మరింత వేడెక్కింది. నోటీసులపై బీఆర్ఎస్ మండిపడుతోంది. బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. దీనిపై కాంగ్రెస్ కూడా ఘాటుగా స్పందిస్తోంది. అసలు వచ్చే ఎన్నికల్లో పొత్తు పెట్టుకునేదే బీఆర్ఎస్, బీజేపీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేస్తోంది. అంతే కాకుండా ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర కూడా జరుగుతోందని ఆరోపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో విచారణ చేస్తున్న పీసీ ఘోష్ కమిటీ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు ఈటల - మిగతా3లో



## మావోయిస్టు కొత్త దళపతి ఎవరు?

- ప్రస్తుత దళం చుక్కానీ వంటి నాయకుడిని కోల్పోవడంతో.. ఆ స్థానం తీసుకోవడం కొత్తవారికి సవాళ్లతో కూడుకొన్న పనే
- ఈ క్రమంలో రెండు పేర్లపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి
- వీటిలో తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లోజుల వేణుగోపాల రావు అలియాస్ సోను పేర్లు తెరపైకి వచ్చాయి.

# హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు

- ప్రధాన మంత్రి ఈ-డ్రైవ్ పథకంకింద హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తాం:
- రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై కుమారస్వామి ఓ ప్రకటన
- సుమారు 11వేల ఈ-బస్సులను 5 నగరాలకు కేటాయిస్తాం




సూర్య ఢిల్లీ:

ప్రధాన మంత్రి ఈ-డ్రైవ్ పథకంకింద హైదరాబాద్‌కు 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి తెలిపారు. రాష్ట్రాలకు ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపుపై కుమారస్వామి గురువారం ఓ ప్రకటన చేశారు. పీఎం ఈ-డ్రైవ్ కింద 11వేల ఈ- బస్సులు మంజూరు చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు. సుమారు 11వేల ఈ-బస్సులను 5 నగరాలకు కేటాయిస్తామన్నారు. వీటిలో బెంగళూరుకు 4,500, ఢిల్లీకి 2,800, అహ్మదాబాద్‌కు 1000, సూరత్‌కు 600 బస్సులు కేటాయిస్తామని పేర్కొన్నారు. మొత్తం 14,028 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్టు వెల్లడించారు. పీఎం ఈ-డ్రైవ్ కింద ఎలక్ట్రిక్ బస్సుల కోసం కేంద్రం రూ.10,900 కోట్లు కేటాయించినట్టు తెలిపారు.



## ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్

- పాకిస్తాన్‌కు ప్రధాని మోదీ వార్నింగ్
- ఉగ్రదాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుంది
- ఆ దేశ సైన్యం, ఆర్థిక వ్యవస్థ భరించాల్సి వస్తుంది
- పాక్ ఉగ్రవాదం ఎగుమతిని కొనసాగిస్తే, ఆ దేశం ఒక్క రూపాయి కోసం కూడా తడబడే పరిస్థితి వస్తుంది



## అణచివేతకు గురైన చోటే పోరాడాలి

- విద్యార్థులు అన్నింటా ప్రాతినిధ్యం, సమానత్వం, విద్యాపరమైన న్యాయం వంటి పలు అంశాలపై దృష్టి సారించాలని
- జాతీయ విద్యా విధానం కింద నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో కూడా అసమానతలు ఉన్నాయి
- విద్యాపరంగా తమకు సరైన వసతులు కల్పించడం లేదు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# 'సీఎం రేవంత్ పనైపోయింది.. అదొక లొట్టపీసు కేసు'

- బ్యారేజ్‌లో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారు
- టైమ్ పాస్ కోసమే కమిషన్ నోటీసులు పంపింది
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు అందాయో? లేదో? తెలియదు
- కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుంది.



సూర్య హైదరాబాద్

తెలంగాణ భవన్: లొట్టపీసు కేసులతో సీఎం రేవంత్ చేసేది ఏమీ లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణాలు, ఇతర అంశాలపై మాట్లాడారు. 'తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. బ్యారేజ్‌లో రెండు పగుళు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారు. టైమ్ పాస్ కోసమే కమిషన్ నోటీసులు పంపింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు అందాయో? లేదో? తెలియదు. కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుంది. మిస్ వరల్డ్ ఫ్లెక్సీలో రేవంత్ రెడ్డి ,బట్టి విక్రమార్క - మిగతా3లో

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక



# దౌత్య యుద్ధం మొదలైంది

**న్యూఢిల్లీ :** పాకిస్థాన్ ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని అంతర్జాతీయ వేదికలపై బహిర్గతం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్ ఔట్‌రీచ్' పేరుతో దౌత్య యుద్ధాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీలు, మాజీ దౌత్యవేత్తలతో కూడిన అఖిలపక్ష బృందాలు మే 21న 33 దేశాలకు పర్యటనలు చేపట్టాయి. ఈ బృందాలు ఐక్యరాష్ట్ర సమితి (ఐరాస) భద్రతా మండలి సభ్య దేశాలతోపాటు భవిష్యత్తులో ఈ మండలిలో చేరే అవకాశం ఉన్న దేశాలను లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ పర్యటనల ద్వారా పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని బహిర్గతం చేయడంతో పాటు, భారత్ దృఢమైన వైఖరిని అంతర్జాతీయ సమాజానికి వివరించడం లక్ష్యంగా ఉంది.ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించారు. ఈ దాడికి బాధ్యత వహిస్తూ, పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద సంస్థలు ఉన్నాయని భారత్ ఆరోపించింది. దీనికి ప్రతీకారంగా, భారత సైన్యం మే 7 నుంచి?10 వరకు 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టి, పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని 9 ఉగ్రవాద శిబిరాలను నాశనం చేసింది. ఈ ఆపరేషన్‌లో 13 వైమానిక స్థావరాలు, జాతీయ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, వందలాది డ్రోన్లు, 70 మందికి పైగా పాక్ సైనిక సిబ్బంది హతమయ్యారు. పాకిస్థాన్ ఎదురుదాడి ప్రయత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది, పాకిస్థాన్ ఉగ్రవాద సహకారాన్ని అంతర్జాతీయంగా బహిర్గతం చేసేందుకు భారత్ ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు 33 దేశాల్లో పర్యటించి, ఆయా దేశాల ప్రభుత్వాధినేతలు, పార్లమెంటేరియన్లు, మేధావులు, మరియు మీడియా ప్రతినిధులతో సమావేశమై భారత్ దృక్పథాన్ని వివరిస్తాయి. మే 21, 2025న ఈ పర్యటనలు ప్రారంభమయ్యాయి, ఇందులో రెండు బృందాలు జపాన్,




యూఏఈకి బయల్దేరాయి.

సంజయ్ ఝా బృందం: జేడీయూ ఎంపీ సంజయ్ ఝా నేతృత్వంలోని ఈ బృందం జపాన్, ఇండోనేసియా, మలేసియా, దక్షిణ కొరియా, సింగపూర్‌లలో పర్యటిస్తుంది. ఈ బృందంలో బీజేపీ ఎంపీలు అపరాజితా సారంగి, బ్రిజ్లాల్, హేమాంగ్ జోషి, ప్రధాన్ బారువా, తృణమూల్ కాంగ్రెస్ నేత అభిషేక్ బెనర్జీ, సీపీఎం నేత జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్, మరియు మాజీ దౌత్యవేత్త మోహన్ కుమార్ ఉన్నారు. శ్రీకాంత్ శిందే బృందం: శివసేన ఎంపీ శ్రీకాంత్ శిందే నేతృత్వంలోని ఈ బృందం డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, సియెర్రా లియోన్, లెబీరియాలో పర్యటిస్తుంది. ఈ బృందం మే 21 రాత్రి 9 గంటలకు యూఏఈకి బయల్దేరనుంది.

**33 దేశాల ఎంపిక..**

ఈ 33 దేశాల ఎంపిక వెనుక ఒక వ్యూహాత్మక ఉద్దేశం ఉంది. బీజేపీ ఎంపీ అపరాజితా సారంగి వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ దేశాలలో 15 ఐరాస భద్రతా మండలి సభ్య దేశాలు (5 శాశ్వత సభ్య దేశాలు: అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, 10 తాత్కాలిక సభ్య దేశాలు) ఉన్నాయి. మిగిలిన దేశాలు భవిష్యత్తులో భద్రతా మండలిలో చేరే అవకాశం ఉన్నవి లేదా అంతర్జాతీయ వేదికలపై భారత్ దృక్పథాన్ని సమర్థించే దేశాలు. విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ మంగళవారం (మే 20, 2025) ఈ బృందాలతో సమావేశమై, ఈ దేశాల ఎంపిక వెనుక ఉన్న వ్యూహాత్మక కారణాలను వివరించారు. ఈ దేశాలు ఐరాసలో భారత్ దౌత్య ప్రభావాన్ని పెంచడంలో, పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

**దౌత్య యుద్ధం లక్ష్యాలు**

ఈ అఖిలపక్ష బృందాలు ఆయా దేశాలలో నిర్వహించే చర్చల ద్వారా కింది లక్ష్యాలను సాధించడానికి ప్రయత్నిస్తాయి..

పాకిస్థాన్ ఉగ్రవాద సహకారం బహిర్గతం: పహల్గాం దాడి వంటి ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ అందిస్తున్న మద్దతును ఆధారాలతో సహా వివరించడం.

ఆపరేషన్ సిందూర్ యొక్క న్యాయబద్ధత: భారత్ యొక్క దాడులు దేశ రక్షణ మరియు ఉగ్రవాద నిర్మూలన కోసం చేపట్టిన చట్టబద్ధమైన చర్యలని స్పష్టం చేయడం.

అంతర్జాతీయ మద్దతు సమీకరణ: ఐరాస భద్రతా మండలి, ఇతర అంతర్జాతీయ సంస్థలలో పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావడానికి మద్దతు కూడగట్టడం.

భారత్ యొక్క శాంతి సందేశం: సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో భారత్ యొక్క నిబద్ధతను, శాంతి స్థాపనకు దాని సహకారాన్ని హైలైట్ చేయడం.

దౌత్య కార్యక్రమంలో సవాళ్లు..

ఈ దౌత్య యుద్ధం అనేక సవాళ్లను ఎదుర్కొంటుంది. పాకిస్థాన్, చైనా వంటి దేశాల మద్దతుతో ఐరాసలో తమ దృక్పథాన్ని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అదనంగా, కొన్ని దేశాలు భారత్, పాకిస్థాన్ మధ్య తటస్థ వైఖరిని అవలంబించవచ్చు. ఇది భారత బృందాలకు అడ్డంకిగా మారవచ్చు. అయినప్పటికీ, వివిధ రాజకీయ పార్టీల నుండి ప్రతినిధులను ఈ బృందాలలో చేర్చడం ద్వారా, భారత్ ఈ కార్యక్రమానికి జాతీయ ఐక్యత యొక్క సందేశాన్ని జోడించింది, ఇది అంతర్జాతీయ సమాజంలో దాని వాదనలకు బలాన్ని చేకూర్చవచ్చు.

# మావోయిస్టు కొత్త దళపతి ఎవరు?

**ఇంటర్నెట్‌డెస్క్:** మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణంతో ఇప్పుడా స్థానంలోకి ఎవరు రానున్నారనే అంశంపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి. ప్రస్తుత దళం చుక్కానీ వంటి నాయకుడిని కోల్పోవడంతో.. ఆ స్థానం తీసుకోవడం కొత్తవారికి సవాళ్లతో కూడుకొన్న పనే. ఈ క్రమంలో రెండు పేర్లపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి. వీటిలో తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లోజుల వేణుగోపాల రావు అలియాస్ సోను పేర్లు తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం తిరుపతి మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు అధిపతిగా ఉన్నారు. ఇది పార్టీ సాయుధ విభాగం. ఇక వేణుగోపాలరావు పార్టీ సైద్ధాంతిక విభాగానికి చీఫ్‌గా పనిచేస్తున్నట్లు భావిస్తున్నారు. వీరిలో తిరుపతి దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాగా.. వేణుగోపాలరావు అగ్రకులానికి చెందినవారు. ఈ నేపథ్యంలో తిరుపతి పగ్గాలు చేపడితే.. దళితులతోపాటు.. ఆదివాసీల్లో పార్టీని బలంగా తీసుకెళ్లేందుకు వారికి అవకాశం లభిస్తుందని ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనావేస్తున్నాయి. పార్టీకి గతంలో నాయకత్వం వహించిన మల్లోజుల కోటేశ్వరరావు, నంబాల కేశవరావుతో పోలిస్తే.. వీరిద్దరూ రెండో శ్రేణి నాయకులు. పాత తరం నాయకుల్లో చాలా మంది ఇప్పటికే చనిపోయారు. ప్రస్తుతం తిరుపతికి 62 ఏళ్లు కాగా.. వేణుగోపాలరావుకు 70 సంవత్సరాల వయస్సు. వీరిద్దరూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారే. తిరుపతిది జగిత్యాల కాగా.. వేణుది పెద్దపల్లి. ఇకఈ నేపథ్యంలో మావోయిస్టులు సాయుధ విభాగం నాయకుడి వైపు మొగ్గుతారా.. లేదా సైద్ధాంతిక విభాగం నాయకత్వాన్ని ఆమోదిస్తారా అన్నది కీలకమని ఇంటెలిజెన్స్



వర్గాలు భావిస్తున్నాయి. వీరిలో వేణుగోపాల్‌కు పార్టీలో సీనియర్ల మద్దతు ఉన్నట్లు భావిస్తున్నారు. ఎందుకంటే.. ఆయన పూర్వపు నాయకుడు మల్లోజుల కోటేశ్వరరావు సోదరుడు. ఇప్పటికీ పార్టీలో ఆయన్ను అతిపెద్ద నాయకుడిగా భావిస్తుంటారు. ఆ స్థానాన్ని వేణుగోపాల్ మాత్రమే భర్తీ చేయగలడని అంచనాలున్నాయి. ఇప్పటికే పార్టీలో ఉన్న పాతతరం నాయకులు ప్రభుత్వంతో చర్చల కోసం ఆయుధాలు వదిలి లొంగిపోవడానికి సిద్ధంగా లేరని అధికారులు చెబుతున్నారు. అబూజ్‌మడ్ అడవుల్లో బుధవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు దళపతి నంబాల కేశవరావ్ అలియాస్ బస్వరాజ్ (70) మరణించారు. ఆయనతో పాటు మావోయిస్టు పత్రిక 'అవామ్-ఇ-జంగ్' ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు సజ్జ వెంకటనాగేశ్వరరావు ఎలియాస్ నవీన్ (61), మావోయిస్టు కంపెనీ కాయ్7 కమాండర్ టిప్పు కూడా ఉన్నారు.

# ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్

**బికనీర్:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడికి ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరుతో 22 నిమిషాల్లోనే ప్రతీకారం తీర్చుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రతీ ఉగ్రవాద దాడికి పాకిస్తాన్ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ప్రధాన మోదీ హెచ్చరించారు. రాజస్థాన్‌లోని బికనీర్‌లో అమృత్ భారత్ స్టేషన్లను ప్రారంభించిన అనంతరం పలానాలో జరిగిన ప్రజా ర్యాలీలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ఉగ్రదాడులకు పాల్పడుతున్న పాకిస్తాన్ భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని, అది ఆ దేశ సైన్యం, ఆర్థిక వ్యవస్థ భరించాల్సి వస్తుందన్నారు. పాక్ ఉగ్రవాదం ఎగుమతిని కొనసాగిస్తే, ఆ దేశం ఒక్క రూపాయి కోసం కూడా తడబడే పరిస్థితి వస్తుందని ప్రధాని మోదీ హెచ్చరించారు. భారతీయుల రక్తంతో ఆడితే పాకిస్తాన్ దానికి భారీ మొత్తంలో నష్టం చవిచూడాల్సి వస్తుందన్నారు.

ఉగ్రవాదం అంతానికే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని, ఇకపై ఉగ్ర దాడి జరిగినట్లయితే, తక్షణమే దానికి కఠిన ప్రతిస్పందన ఉంటుందని ప్రధాని మోదీ హెచ్చరించారు.. ఇందుకు సమయాన్ని, విధానాన్ని, నిబంధనలను భారత సైన్యం స్వయంగా నిర్ణయిస్తుందన్నారు. అణ్వాయుధాల బెదిరింపులతో భారతదేశం వెనక్కి తగ్గబోదని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వ్యక్తులను, ప్రభుత్వాన్నీ వేరు చేయలేమని ప్రధాని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌లో 'స్టేట్', 'నాన్-స్టేట్ యాక్టర్స్' (గూండాలు) కలిసి ఆడే ఆటలు ఇక కొనసాగవన్నారు. 22వ తేదీన జరిగిన పాక్ దాడికి ప్రతిగా 22 నిమిషాల్లో తొమ్మిది ఉగ్రవాద స్థావరాలు ధ్వంసం చేశామని ప్రధాని పేర్కొన్నారు.



**పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్నాం : ప్రధాని మోదీ**

భారత్ ప్రతీకార దాడి చేస్తే ఫలితం ఎంత ఘోరంగా ఉంటుందో ప్రపంచానికి స్పష్టంగా చూపించామని, ప్రతి భారతీయుడు ఉగ్రవాదాన్ని నేలమట్టం చేయాలనే సంకల్పంతో ఉన్నారడన్నారు. భారత సైన్యం ప్రజల ఆశీర్వాదంతో ఆ సంకల్పాన్ని నెరవేర్చిందన్నారు. భారత ప్రభుత్వం మూడు దళాలకూ పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. పాకిస్తాన్‌ను మోకాళ్లపై సాగిలపడేలా చేయడానికి భారత సైన్యం చక్రవ్యూహం రచించిందని ప్రధాని మోదీ అన్నారు. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిగా మే 7న భారత్ ప్రతీకార సైనిక చర్య ప్రారంభించింది. ప్రభుత్వ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఆపరేషన్ సమయంలో జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ తదితర ఉగ్రవాద గ్రూపులతో సంబంధమున్న దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

## వక్ఫ్ పిటిషన్లపై సుప్రీం కోర్టు తీర్పు రిజర్వ్




**ఢిల్లీ:** వక్ఫ్ చట్ట సవరణపై స్టే విధించాలన్న అంశంపై సుప్రీంకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం (మే22) ఈ పిటిషన్లపై బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ వాదనలు ఆసక్తికరంగా సాగాయి. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, రాజీవ్ ధావన్, అభిషేక్ మను సింఘ్వి వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం వక్ఫ్ బిల్లు సవరణ చట్టాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలన్న విజ్ఞప్తిపై ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం తన ఉత్తర్వులను రిజర్వ్ చేసింది.

## అణచివేతకు గురైన చోటే పోరాడాలి



**దిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిల్లీ యూనివర్సిటీని సందర్శించి విద్యార్థులతో ముఖాముఖీలో మాట్లాడారు. యూనివర్సిటీ నార్త్ క్యాంపస్‌లో పలువురు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులతో విద్యాపరమైన సమస్యలపై ఆయన చర్చించారు. విద్యార్థులు అన్నింటా ప్రాతినిధ్యం, సమానత్వం, విద్యాపరమైన న్యాయం వంటి పలు అంశాలపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్షనేత సూచించారు. దిల్లీ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో విద్యార్థులు హాజరై తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజాస్వామ్యంలో విద్యార్థుల భాగస్వామ్యం, సమ్మిళిత విద్యాసంస్థల ప్రాముఖ్యతపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలుస్తోంది. అధ్యాపక పదవుల్లో బడుగు వర్గాల ప్రాతినిధ్యం లేకపోవడంపై ఈ సందర్భంగా విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత పదవుల నియామకాలల్లో కూడా తమ వర్గాలపై చిన్నచూపు ఉందని వారు కాంగ్రెస్ నేతకు తెలిపారు. జాతీయ విద్యా విధానం కింద నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో కూడా అసమానతలు ఉన్నాయన్నారు. విద్యాపరంగా తమకు సరైన వసతులు కల్పించడం లేదని, గైర్హాజరు స్థితిగతులపై మార్కింగ్ చేపట్టకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. అనంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. "విద్యార్థులు డా. బీఆర్ అంబేద్కర్ సందేశాన్ని తప్పకుండా ఆచరించాలి.. విద్యార్థులు "చదవాలి, నిలదీయాలి, వ్యవస్థీకరించాలి". న్యాయమైన, సమగ్ర విద్యా పర్యావరణ వ్యవస్థను సృష్టించడంలో స్టూడెంట్స్ కీలక పాత్ర పోషించాలి. విద్యార్థుల పాత్ర తరగతి గదులకు బయట కూడా ఉండాలి. అణచివేతకు గురైన, ప్రాతినిధ్యం తక్కువైన చోట హక్కుల కోసం పోరాడాలి" అని కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించారు. రన్యారావుకు 'వెడ్డింగ్ గిఫ్ట్' ఇచ్చారు: కర్ణాటక మంత్రిపై డీకే శివకుమార్ వ్యాఖ్యలు కాగా.. విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చినందుకు వర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు రౌణాక్ ఖాత్రీ రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.

## కోడ్ భాషలో చాటింగ్

**ముంబై :** దేశవ్యాప్తంగా పేలుళ్లకు కుట్ర కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అహం పేరుతో 12 మందితో సిరిజ్ ఓ గ్రూప్ ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్, వరంగల్, విజయనగరం యువకులతో గ్రూప్ క్రియేట్ చేశాడు. సౌదీలో ఉన్న ఇమ్రాన్ ఆదేశాలతో అహం సంస్థను ఏర్పాటు చేశాడు సిరాజ్. అహం సంస్థ కోసం 40 లక్షల నగదును సిరాజ్‌కు పంపాడు ఇమ్రాన్.పేలుళ్లకు కేసులో సిరాజ్, సమీర్‌ను 5 రోజుల కస్టడీకి అనుమతించింది కోర్టు. సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్టులో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించారు. సిరాజ్, సమీర్ ఫోన్ చాటింగ్స్ రిట్రీవ్ చేశారు పోలీసులు. ఇన్‌స్టాలో కోడ్ భాషలో సిరాజ్, సమీర్ మాట్లాడుకున్నారు. అమెజాన్ నుంచి పేలుడు పదార్థాలు కొనుగోలు చేయాలని చాటింగ్ చేశారు. విజయనగరంలో కెమికల్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని సిరాజ్ నిర్ణయించాడు. కెమికల్ ల్యాబ్‌కు అందరినీ తీసుకొచ్చి ప్రయోగాలు చేసేలా సిరాజ్ ప్లాన్ చేశాడు.ఆర్ఎస్ఎస్ నేతలను టార్గెట్ చేద్దామని యువకులకు తెలిపాడు సిరాజ్. అది సక్సెస్ అయిన తర్వాత మరిన్ని పనులు చేద్దామని సిరాజ్ ప్లాన్ చేశాడు. ప్లాన్ రెడీ అయ్యింది, అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం అంటూ చాటింగ్ చేశాడు. ఆర్డర్ చేసిన పేలుడు పదార్థాలను వీడియో చాటింగ్‌లో చూపెట్టుకున్నాడు సిరాజ్. 12 మంది కలిసి గ్రూప్ కాల్‌లో మాట్లాడుకుందామని తెలిపాడు సిరాజ్.

## తుర్కియేకి బలమైన సందేశం పంపాం - భారత్

***%ఇంటర్నెట్ డెస్క్:*** ఆపరేషన్ సిందూర్ (%ాజూవతీఫ్ఱశీఅ ాఱఅసశీశీతీ%) సమయంలో పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతుగా నిలవడాన్ని భారత్ తీవ్రంగా పరిగణిస్తున్న విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని ఆ దేశానికి తెలియజేశామని, పాకిస్థాన్‌కు మద్దతిస్తే సీమాంతర ఉగ్రవాదాన్ని తుర్కియే ప్రోత్సహించినట్లు భావించాల్సి వస్తుందనే సందేశాన్ని పంపించామని దిల్లీ వెల్లడించింది. దశాబ్దాలుగా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్న దాయాది దేశాన్ని తుర్కియే కట్టడి చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపింది. "సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు నిలిపివేయాలని తన మిత్రదేశమైన పాకిస్థాన్‌ను తుర్కియే బలంగా కోరుతుందని ఆశిస్తున్నాం. దశాబ్దాలుగా కేంద్రీకృతమైన ఉగ్రవాద వ్యవస్థలపై గట్టి చర్యలు తీసుకోవాలి. భారత్‌పై ఉగ్రదాడులు చేసే సంస్థలు, వాటికి మద్దతిస్తున్న దేశాలపై తుర్కియే కఠినవైఖరి తీసుకోవాలి. ఉగ్రవాదం అంశంలో ఎర్డోగాన్ సర్కార్ గట్టిగా వ్యవహరిస్తే రెండు దేశాల మధ్య సంబంధాలు నిర్మితమవుతాయి" అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌దీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఇటీవల సెలబీ ఏవియేషనపై చర్యలు తీసుకోవడంపై స్పందిస్తూ.. భారత్‌లోని తుర్కియే రాయబార కార్యాలయంతో చర్చిస్తున్నట్లు జైశ్వాల్ వెల్లడించారు. అయితే, ఆ నిర్ణయాన్ని బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ (%దీజూూా%) తీసుకుందన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పాక్‌కు అండగా నిలిచిన తుర్కియేపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న వేళ.. ఆ దేశానికి చెందిన విమానయాన సేవల సంస్థకు సెక్యూరిటీ క్లియరెన్స్ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

# 27 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు శుభవార్త అందించేందుకు సిద్ధమవుతోంది. వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న సుమారు 27 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేయడానికి జాబ్ క్యాలెండర్‌ను రీషెడ్యూల్ చేస్తూ కసరత్తు చేపట్టింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు కొత్త ఆశలు రేకెత్తిస్తోంది. పోలీస్, ఇంజినీరింగ్, గ్రూప్?3, గ్రూప్?4, మరియు ఇతర డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతోంది.రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను సమీక్షించి, దాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి రీషెడ్యూల్ చేస్తోంది. ఈ క్రమంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి, నోటిఫికేషన్ల జారీకి సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రక్రియలో పారదర్శకత మరియు వేగవంతమైన రిక్రూట్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు సమాచారం. ఈ ఉద్యోగాల భర్తీ ద్వారా రాష్ట్ర పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, నిరుద్యోగ సమస్యను తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.




**శాఖల వారీగా ఉంంంద్యోగాల వివరాలు**

ప్రభుత్వం భర్తీ చేయనున్న 27 వేల ఉద్యోగాలు వివిధ శాఖలకు సంబంధించినవి. ఈ పోస్టుల వివరాలు ఇలా ఉన్నాయి.

పోలీస్ శాఖ: సుమారు 14 వేల ఉద్యోగాలు. ఇందులో కానిస్టేబుల్, సబ్?ఇన్‌స్పెక్టర్ వంటి పోస్టులు ఉన్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు, చట్టం అమలును మరింత బలోపేతం చేసేందుకు ఈ భర్తీ కీలకం.

ఇంజినీరింగ్ శాఖ: 2 వేల పోస్టులు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక ప్రాజెక్టులకు ఇంజినీర్ల నియామకం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది.

గ్రూప్?3 మరియు గ్రూప్?4: వెయ్యి పోస్టులు. ఈ రెండు విభాగాలకు సిలబస్, అర్హతలు ఒకే విధంగా ఉండటంతో, ఒకే పరీక్ష ద్వారా ఈ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ (జీపీవో): 7 వేల జనరల్ పర్పస్ ఆఫీసర్ (జీపీవో) పోస్టులు. వివిధ శాఖల్లో అడ్మినిస్ట్రేటివ్ అవసరాలను తీర్చడానికి ఈ పోస్టులు కీలకం.

గ్రూప్?3, గ్రూప్?4 కోసం ఒకే పరీక్ష

గ్రూప్?3, గ్రూప్?4 పోస్టులకు సంబంధించిన సిలబస్, అర్హతలు సమానంగా ఉండటం వల్ల, ఈ రెండు విభాగాలకు ఒకే పరీక్ష నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నిర్ణయం అభ్యర్థులకు సౌలభ్యం కల్పించడమే కాకుండా, రిక్రూట్‌మెంట్ ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ పరీక్షలో అభ్యర్థులు ఒకే సిలబస్ ఆధారంగా రెండు విభాగాలకు అర్హత సాధించే అవకాశం ఉంటుంది, దీనివల్ల సమయం, వనరులు ఆదా అవుతాయి.

రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో పారదర్శకత

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పర్యవేక్షించనుంది. నోటిఫికేషన్లు జారీ అయిన తర్వాత, అర్హతలు, సిలబస్, పరీక్షల తేదీల వివరాలను టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించనుంది. ఈ ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడానికి ఆన్‌లైన్ అప్లికేషన్ విధానం, డిజిటల్ హాల్ టికెట్లు, మరియు ఫలితాల ప్రకటనలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉంటాయి.

అదనంగా, ఈ భర్తీ ప్రక్రియలో రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా పాటించనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర వర్గాలకు చెందిన అభ్యర్థులకు నిబంధనల ప్రకారం రిజర్వేషన్‌లు కల్పించబడతాయి.

**యువతకు ఆశాకిరణం..**


ఈ 27 వేల ఉద్యోగాల భర్తీ నిర్ణయం రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఉద్యోగాల భర్తీ వల్ల రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని, అదే సమయంలో యువతకు కొత్త అవకాశాలు లభిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఖమ్మంలో దుర్గం చెరువు తరహా కేబుల్ బ్రిడ్జి

**ఖమ్మం,:** హైదరాబాద్ దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి నగరంలో ఒక ప్రముఖ పర్యాటక ప్రదేశంగా మారింది. రాత్రి వేళల్లో వెలిగే రంగురంగుల విద్యుద్దీపాలతో ఇది సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూనే.. ఒక అద్భుతమైన దృశ్యంగా నిలుస్తుంది. అటువంటి కేబుల్ బ్రిడ్జినే ఖమ్మం పట్టణంలోనూ అందుబాటులోకి రానుంది.ఖమ్మం నగరంలో దుర్గం చెరువు తరహాలో మున్నేరు నదిపై నిర్మిస్తున్న సుందరమైన కేబుల్ బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.180 కోట్ల వ్యయంతో రూపుదిద్దుకుంటున్న ఈ వంతెన ఖమ్మం నగరానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపును తీసుకురానుంది. వాహనాల రాకపోకలతో పాటు పర్యాటకులు సేదతీరేందుకు వీలుగా విశాలమైన ఫుట్‌పాత్‌లు, రంగురంగుల విద్యుత్ దీపాలు, ఇతర ఆకర్షణీయమైన హంగులు ఏర్పాటు చేయనున్నారు.వచ్చే వర్షాకాలం నాటికి వంతెన పిల్లర్లు స్లాబ్ స్థాయికి చేరుకునేలా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ఏడాది వరదల కారణంగా పనులు నిలిచిపోయినప్పటికీ.. ఈసారి వరదలను తట్టుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే నదికి ఇరువైపులా 15 పిల్లర్ల నిర్మాణం పూర్తయింది. వీటిపై కాంక్రీట్ స్లాబ్‌లను అమర్చే ప్రక్రియ జరుగుతోంది. వంతెనపై నాలుగు వరుసల రోడ్డు నిర్మాణానికి అవసరమైన 128 కాంక్రీట్ సెగ్మెంట్లలో 50 శాతం ఇప్పటికే అమర్చారు.ముఖ్యంగా, నది మధ్యలో నిర్మించాల్సిన రెండు ప్రధాన పిల్లర్లు (ఖ-7, ఖ-8), వీటిపైనే వంతెన తీగల నిర్మాణం ఆధారపడి ఉంటుంది, వాటి కాంక్రీట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ ప్రత్యేకమైన కేబుల్ బ్రిడ్జి నమూనా నది మధ్యలో ఎక్కువ పిల్లర్ల అవసరాన్ని తగ్గిస్తుంది. కేవలం ఈ రెండు పిల్లర్ల నుండి అమర్చే బలమైన కేబుల్ బ్రిడ్జి పూర్తి భారాన్ని మోస్తాయి. బ్రిడ్జి 21 మీటర్ల వెడల్పుతో, మధ్యలో డివైడర్‌తో పాటు నాలుగు వరుసల రహదారిని, ఇరువైపులా ఫుట్‌పాత్‌లను కలిగి ఉంటుంది. ప్రస్తుతం పాత వంతెనపై రాకపోకలు నిలిపేశారు. అప్రోచ్ రోడ్డు పనులు వేగంగా జరుగుతుండగా.. త్వరలోనే రాకపోకలను పునరుద్ధరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఈ తీగల వంతెన పూర్తయితే ఖమ్మం నగరం ఒక కొత్త పర్యాటక ప్రాంతంగా మారుతుందని అధికారులు చెబుతున్నారు.

# హడావిడిగా నోటీసులు ఎందుకు

**హైదరాబాద్ :** తెలంగాణ పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్‌గా మారుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ముగ్గురు నేతల టార్గెట్‌గా కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ ముగ్గురు విషయంలో కీలక అస్త్రం లభించడంతో..ప్రయోగించేందుకు రంగం సిద్ధమైందన్న టాక్ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిగ్గా మారింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ టార్గెట్‌గా ఉచ్చు బిగించేందుకు రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుందట.భాగంగానే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటెల రాజేందర్‌లను విచారణకు పిలవాలని సర్కార్ నిర్ణయించిందట. అందుకే ఆఘమేఘాల మీద జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ విచారణకు హాజరుకావాలంటూ ఈ ముగ్గురికి విడి విడిగా నోటీసులు జారీ చేసిందట. ఇంత హడావుడిగా నోటీసులు ఎందుకు జారీచేసింది..? దాని వెనుక అసలేం జరగిందన్న దానిపై ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠ రేపుతోంది.కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై తెలంగాణ ప్రభుత్వం గతేడాది మార్చిలో జస్టిస్ పినాకిని చంద్రఘోష్ ఆధ్వర్యంలో కమిషన్‌ను నియమించింది. 3 నెలల్లో విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని కమిషన్ కు ప్రభుత్వం గడువు విధించింది. కానీ నేటికీ విచారణ పూర్తికాకపోవడంతో ఇప్పటివరకు ఐదుసార్లు గడువు పెంచింది. విచారణలో భాగంగా కమిషన్ క్షేత్రస్థాయిలో ఫీల్డ్ విజిట్ చేయడంతో పాటు ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వామ్యమైన అధికారులందరిని పిలిచి బహిరంగ విచారణ చేసింది.అలాగే ప్రజల నుంచి కూడా సమాచారం సేకరించింది. చివరకు ఐఏఎస్‌లను సైతం బహిరంగ విచారణ చేసింది. ప్రాజెక్టు విషయంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ..ఎన్‌డీఎస్ఏ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విచారణ జరిపిన విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ సైతం నివేదికలు ఇచ్చాయి. వీటన్నింటి ఆధారంగా జస్టిస్ చంద్రఘోష్ నివేదికను సైతం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ నెలాఖరుతో కమిషన్ గడువు ముగియనుండటంతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు సిద్ధమైంది. కానీ ఇంతలో ఆల్ ఆఫ్ సడెన్‌గా ప్రభుత్వం మరో రెండు నెలల గడువు పెంచుతూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.కమిషన్ గడువు మరోసారి పెంచడంతో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. పొలిటికల్ లీడర్లను విచారించాలన్న ఆలోచనలో భాగంగానే గడువు పెంచారనే చర్చ నడుస్తోంది. కమిషన్ విచారణలో భాగంగా ఐఏఎస్‌లు..పూర్తిగా గత ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకే పనిచేశామని వివరణ ఇచ్చారు. దీంతో అప్పట్లోనే పొలిటికల్ లీడర్లను కూడా విచారణకు పిలవాలని కమిషన్ భావించింది. కానీ లీగల్ సమస్యలను దృష్టిలో పెట్టుకొని కమిషన్ ఆ ఆలోచనను విరమించుకుంది.ఎన్‌డీఎస్ఏ, విజిలెన్స్



ఎన్ఫోర్స్‌మెంట్ నివేదికలతో పాటు ఇంజనీర్లు, ఐఏఎస్‌లు ఇచ్చిన వివరణల ఆధారంగా రిపోర్ట్ ఇవ్వాలని భావించింది. కానీ తాజాగా తన ఆలోచనను మార్చుకున్న కమిషన్..పొలిటికల్ లీడర్లను సైతం విచారణకు పిలవాలని డిసైడ్ అయిందట. అందుకే ప్రాజెక్టు నిర్మాణంలో భాగ స్వామ్యమైన ఈ ముగ్గురిని విచారణ చేయకపోతే.. అసంపూర్తిగా ఉంటుందనే ఆలోచనతో ఓ నిర్ణయానికి వచ్చిన కమిషన్ తాజాగా కేసీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్లకు నోటీసులు జారీ చేసింది. జూన్ 5న కేసీఆర్, జూన్ 6న హరీశ్ రావు, జూన్ 9న ఈటల విచారణకు హాజరుకావాలంటూ నోటీసుల్లో పేర్కొంది కమిషన్.మొత్తంమీద ప్రతిపక్షానికి చెందిన ముగ్గురు కీలక నేతలు కేసీఆర్, హరీష్‌రావు, ఈటెల రాజేందర్‌లను విచారణ చేసేందుకు కాళేశ్వరం కమిషన్ సిద్ధం కావడంతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కినట్లు అయింది. విచారణకు రావాలని కమిషన్ అయితే ముగ్గురు నేతలకు నోటీసులైతే జారీచేసింది. కానీ ఆ ముగ్గురు నేతలు అసలు కమిషన్ ముందు విచారణకు హాజరవుతారా లేదా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారే అవకాశం ఉంది. ఒకవేళ ముగ్గురు నేతలు గనుక కమిషన్ ముందు విచారణకు హాజరైతే..తెలంగాణ పాలిటిక్స్ మరోసారి హాట్ హాట్‌గా మారనున్నాయి. మునుముందు ఈ వ్యవహారం ఎటువైపుకు దారితీస్తుందనేది చూడాల్సి ఉంది

## రగులుతున్న తెలంగాణ రాజకీయం

-మొదటిపేజీ తరువాయి

రాజేంద్ర, హరీష్‌రావుకు నోటీసులు జారీ చేసింది. ప్రాజెక్టుపై నెలకొన్న అనుమానాలపై సమాధానం చెప్పాలని పేర్కొంది. ఇదే ఇప్పుడు తెలంగాణలో రాజకీయ రచ్చకు కారణమైంది. దీనిపై బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. నోటీసు వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ నేతలంతా ప్రెస్‌మీట్లు పెట్టి ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీకి పాలన చేతకాదని, ఇచ్చిన హామీల నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకు ఈ కుటిలయత్నం చేస్తున్నారని అన్నారు. దీన్నిపై కచ్చితంగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. తెలంగాణలో రేవంత్ సర్కారు 20 నుంచి 30 వరకు కమీషన్లు లేనిదే ఏ పని చేయడం లేదని కేటీఆర్ అన్నారు. తమ ప్రభుత్వంలో లంచాలు లేనిదే ఏ పని కావడం లేదని మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా అంగీకరిస్తున్నారని అన్నారు. ఇవీ, పథకాలపై ప్రజల నుంచి వస్తున్న ఒత్తిడి నుంచి డైవర్ట్ చేయడానికే కాళేశ్వరం కమిషన్ నోటీసులు డ్రామా తెరపైకి తెచ్చారని అన్నారు. ఇదో చిల్లర ప్రయత్నమని అన్నారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీస్తూనే ఉంటారని అన్నారు. ఈ నోటీసులపై మాజీ మంత్రి ఈటల రాజేంద్ర మాట్లాడుతూ ఇలాంటి వాటికి భయపడే ప్రసక్తి లేదన్నారు. నోటీసులు అందితే కచ్చితంగా కమిషన్‌కు సహకరిస్తామని ఓ ఛానల్‌తో మాట్లాడుతూ అన్నారు. చట్టాలపై తమకు గౌరవం ఉందని చెప్పుకొచ్చారు. ఇలాంటి చిల్లర ప్రయత్నాలతో తనను భయపెట్టలేరని అభిప్రాయపడ్డారు. అప్పట్లో ఆ శాఖ కార్యదర్శిగా ఉన్న వ్యక్తే ఇప్పుడు సీఎస్‌గా ఉన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలకు పాలనపై పట్టు లేదని అందుకే చిల్లర ప్రయత్నాలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. కాళేశ్వరం విషయంలో నోటీసులు ఇచ్చినందున ప్రభుత్వం బీజేపీ, బీఆర్ఎస్ కక్ష పెంచుకున్నారని ఆరోపించారు కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి. అందుకే తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. చట్టానికి లోబడే అందరికీ నోటీసులు ఇచ్చారని ఈ విషయాన్ని మర్చిపోయి ప్రభుత్వంపై కక్షసాధింపులకు దిగబోతున్నారని కామెంట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కూటమిగా పోటీ చేయబోతున్నాయని అన్నారు. ప్రజాప్రభుత్వ రాకుండా గట్టి ప్రయత్నాలు జరుగుతున్నట్టు అనుమానం వ్యక్తం చేశారు. అసలు కేసీఆర్‌తోపాటు మాజీ మంత్రులకు ఘోష్ కమిటీ ఇచ్చిన నివేదికతో ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు మల్లు రవి. ఇస్తే సమాధానం చెప్పాలని ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. ఇదేం ఈ దేశంలో కొత్తకాదని వివరించారు. ఇప్పుడు కూడా తప్పు చేయలేదని కమిషన్ ముందుకెళ్లి నిరూపించుకోవాలని సూచించారు. విచారణకు సహకరించి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవాలన్నారు. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలపై జూన్ ఐదో తేదీ విచారణకు రావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఆరో తేదీని హరీష్‌రావును పిలిచింది. ఏడో తేదీన ఈటలకు టైం ఇచ్చింది. ఈ నోటీసుల సంగతి వెలుగు చూసిన వెంటనే కేసీఆర్, హరీష్‌రావు సమావేశమై చర్చించారు. ఈ కమిషన్ ఎదట హాజరవుతారా లేదా అనేది ఆసక్తిగా మారింది.

## ‘సీఎం రేవంత్ పనైపోయింది.. అదొక లొట్టపీసు కేసు’

-మొదటిపేజీ తరువాయి

జూపల్లి కృష్ణారావు ఫొటోలు ఉన్నాయి. వీరిలో ఎవరు మిస్ వరల్డో అర్థం కావడం లేదు. కమిషన్లు దండుకోవడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది.కేసీఆర్ వరంగల్‌కు కదలగానే ఈ ప్రభుత్వానికి భయం పట్టుకుంది. అందుకే కమిషన్ నోటీసుల పేరుతో డైవర్ట్ పాలిటిక్స్ చేసేందుకు సిద్ధమయ్యారు.కాళేశ్వరం ప్రాజెక్టు గురించి నిజం నిలకడగా తెలుస్తుంది.ఎ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనైపోయింది. లొట్టపిసు కేసులతో ఏం కాదు. కోటిమంది మహిళలను కోటీశ్వరలను చేస్తామని అంటున్నారు. అవి అలవికాని హామీలు. ప్రతిపక్షంలో ఉంటూ రేవంత్ నిద్ర పట్టకుండా చేస్తున్నాం. ఇచ్చిన హామీల్ని అమలు చేయాలని నిలదీస్తున్నాం’ అని అన్నారు. జూన్ ,జూలైలో బీఆర్ఎస్ నూతన మెంబర్షిప్ ప్రారంభమవుతుంది. ఆ తరువాత శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయి. పార్టీ బలోపేతం కోసం అందరం కలిసి కట్టుగా చేయాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ దిశా నిర్ధేశం చేశారు.

## దర్శనం కోసం మహబూబ్‌నగర్ భక్తుల న్యాయపోరాటం?

**వినియోగదారుల కమిషన్ తీర్పుతో దిగొచ్చిన టీటీడీ**



**మహబూబ్ నగర్ :** కోవిడ్ కారణంగా శ్రీవారి సేవల్లో పాల్గొన లేకపోయిన భక్తులకు వినియోగదారుల కమిషన్ తీర్పుతో న్యాయం జరిగింది. మేల్‌చాట్ వస్త్ర సేవకు బదులు బ్రేక్ దర్శనంలో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తామన్న టీటీడీపై భక్తులు న్యాయపోరాటం చేశారు. చివరకు కమిషన్ హెచ్చరికతో తప్పు దిద్దుకున్నారు.తిరుమల శ్రీవారి సన్నిధిలో నిర్వహించే తిరుప్పావడ, మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనడానికి తీవ్రమైన పోటీ ఉంటుంది. ఈ క్రమంలో 2021లో సేవల్లో పాల్గొనేందుకు 2008లో ఓ భక్తుడు దరఖాస్తు చేసుకున్నాడు. టీటీడీ లక్కీ డ్రాలో అతనికి అవకాశం దక్కింది.కోవిడ్ కారణంగా తిరుమలలో సేవల్ని రద్దు చేయడంతో ఆ భక్తుడికి మేల్‌ఛాట్ వస్త్ర సేవల్లో పాల్గొనే అవకాశం దక్కలేదు. కోవిడ్ ఆంక్షల కారణంగా ఆర్జిత సేవల్ని రద్దు చేయడంతో ఆ తర్వాతి కాలంలో తిరుప్పావడం, మేల్‌ఛాట్ సేవల్లో పాల్గొనేందుకు అనుమతించలేమని టీటీడీ తేల్చేసింది.టీటీడీ తీరుపై మహబూబ్‌నగర్‌కు చెందిన భక్తుడు విని యోగదారుల కమిషన్‌ను ఆశ్రయించి విజయం సాధిం చారు. తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన వ్యాపారవేత్త శెట్టి చంద్రశేఖర్ దంపతులతో పాటు, వారి కుమా రుడు, కోడలు తిరుమల శ్రీవారికి ప్రతి గురువారం నిర్వహించే తిరుప్పావడ, శుక్రవారం నిర్వహించే మేల్ చాట్ వస్త్ర సేవల్లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్నారు.2008 నవంబరు 26న రూ.21,250తో టీటీడీ పేరిట డీడీ తీసి లేఖతో సహా తిరుమల పేష్కార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. స్లాట్ బుకింగ్ ప్రకారం 2021 సెప్టెంబరు 10న సేవల్లో పాల్గొనేందుకు వారికి సేవల్ని కేటాయించారు. 2021లో వారికి కేటాయించిన స్లాట్ బుకింగ్ కోవిడ్ కారణంగా రద్దు చేశామని, దాని స్థానంలో వారికి బ్రేక్ దర్శనానికి అవకాశం కల్పిస్తామని టీటీడీ అధికారులు తెలిపారు.తిరుప్పావడ, మేల్‌చాట్ వస్త్ర సేవల కోసం దాదాపు 12ఏళ్లు ఎదురు చూశామని టీటీడీ ప్రతిపాదన సహేతుకంగా లేదంటూ చంద్రశేఖర్ మహబూబ్ నగర్ జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో ఫిర్యాదు చేశారు. భక్తుల దరఖాస్తు మేరకు శ్రీవారి సేవల్లో పాల్గొనే అవకాశం కల్పించాలని, అలా కాకుంటే రెండు జంటలకు రూ.10 లక్షల చొప్పున చెల్లించాలని కమిషన్ న్యాయమూర్తి ఎం. అనూరాధ 2024 మే 8న తీర్పునిచ్చారు.జిల్లా కమిషన్ తీర్పును టీటీడీ సవాల్ చేసింది. రాష్ట్ర వినియోగ దారుల కమిషన్‌ను ఆశ్రయించడంతో వివాదాన్ని జిల్లా కమిషన్‌లోనే తేల్చుకోవాలని సూచించింది. మే 15న జరిగిన విచారణలో గతంలో ఇచ్చిన తీర్పునకు కట్టుబడి ఉంటారో, తీర్పులో 50% డిపాజిట్ చేస్తారో తేల్చుకోవాలని న్యాయమూర్తి ఆదేశించారు. కమిషన్ ఆదేశాలతో చంద్రశేఖర్ దంపతులతో పాటు అతని కొడుకు, కోడలికి ఆగస్టు 14, 15 తేదీల్లో శ్రీవారి సేవల్లో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తూ టికెట్లను పంపారు.

# తక్కువ ప్రమాదకరమైన సరీసృపాలు తాబేళ్లు

ప్రతి సంవత్సరం మే 23న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ తాబేలు దినోత్సవం నిర్వహించ బడుతుంది. తాబేళ్ళ మనుగడపై మానవ దృష్టి సారించడానికి, వాటిని సంరక్షించేలా ప్రోత్సహించడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు. 1990 లో స్థాపించబడిన లాభాపేక్షలేని సంస్థ అయిన అమెరికన్ తాబేలు రెస్క్యూ ప్రపంచ తాబేలు దినోత్సవ వేడుకలకు స్పాన్సర్ చేస్తుంది. "తాబేళ్లను కాపాడుదాం...ప్రపంచ తాబేలు దినోత్సవ అవగాహనను ప్రపంచమంతా పంచుకుందాం" నినాదంతో కార్యక్రమాలను చేపడుతుంది. ప్రపంచంలోని పురాతన జీవుల పట్ల జ్ఞానాన్ని పెంచడానికి, ఉన్న జాతులను. కాపాడడానికి ప్రపంచ తాబేలు దినోత్సవం ప్రారంభించ బడింది. తాబేళ్లు పెంపుడు జంతువులుగా కాకుండా వన్యప్రాణులు అనే భావనను వ్యాప్తి చేస్తూ, ప్రపంచ వ్యాప్తంగా తాబేళ్ల పట్ల కారుణ్యం, తాబేళ్ళలో అక్రమ వ్యాపారాన్ని నిలువరించడం...అంతిమ లక్ష్యంగా తాబేలు దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తారు. మొట్టమొదటి తాబేళ్లు 300 మిలియన్ సంవత్సరాల క్రితం బల్లులు, పాముల కన్నా మొసళ్ళు, పక్షులకు దగ్గరి సంబంధం ఉన్న సరీసృపాల సమూహం నుండి విడిపోయి పరిణామం చెందినట్లు చెపుతారు. అప్పటి నుండి అనేక తాబేలు జాతులు మనుగడ సాగించాయి. అయితే ఆహార పరిశ్రమ, నివాస విధ్వంసం, గ్లోబల్ వార్మింగ్ మరియు క్రూరమైన పెంపుడు జంతువుల వ్యాపారం ఫలితంగా వేగంగా కనుమరుగు అవుతున్నాయి. తాబేలు లేదా కూర్మము మహా విష్ణువు యొక్క అవతారంగా పురాణాలు పేర్కొన్నాయి. ఇవి దృఢమైన పైకప్పుగల ప్రాచీన సరీసృపాలు. ఇవి ట్రయాసిక్ యుగం నుంచి ఎలాంటి మార్పులు లేకుండా జీవించి ఉన్న జీవులు. వీటిని అతి ఎక్కువ జీవిత కాలాన్ని కలిగియున్న జీవులుగా భావిస్తారు. తాబేలు గుడ్లలో విటమిన్లు, ఖనిజాలు, పచ్చసొనలో చర్మం అందానికి కారణ మైన విటమిన్ ఇ మరియు దృష్టికి అవసరమైన విటమిన్ ఎ ఉన్నాయి. ఈ ఆహారంలో విటమిన్ డి పెద్దలలో బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుడ్లలో బి విటమిన్లు ఉన్నాయి, ఇవి మొత్తం శరీర కార్యకలాపాలపై, ప్రధానంగా నాడీ వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. ఈ ఉత్పత్తి హృదయనాళ వ్యవస్థ కార్యకలాపాలను సాధారణీక రించే, జుట్టు, గోర్లు, దంతాలను మెరుగు పరిచే ఇతర ప్రయోజన కరమైన పదార్థాలను కలిగి ఉంటుంది. ఖనిజాల విషయాని కొస్తే, తాబేలు గుడ్లలో ఇనుము ఉంటుంది, ఇది రక్తం ఏర్పడటాన్ని ప్రోత్సహిస్తుంది. రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ ఆహారంలో మెగ్నీషియం కూడా ఉంది, ఇది గుండె కండరాల చర్యను మెరుగు పరుస్తుంది. కాల్షియం ఉండటం వల్ల ఎముక కణజాలం బలపడుతుంది. సాధారణ వాడకంతో, జీవక్రియ ప్రక్రియలు, జ్ఞాపకశక్తి, పనితీరు, మొత్తం జీవి యొక్క స్వరం మెరుగు పడతాయి. తాబేళ్ల గుడ్లలో లభించే ప్రోటీన్, కణాల పునరుద్ధరణను మెరుగు పరుస్తుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. రేడియేషన్ థెరపీ తర్వాత లేదా పెద్ద మొత్తంలో రేడియేషన్ తీసుకున్నపుడు తాబేలు ఆహారం అవసరమని చెపుతారు. రక్త ప్రసరణ, అలసట, మానసిక రుగ్మతల సమస్యల విషయంలో ఇవి వాడటం మంచిదం టారు. న్యూక్లియర్ పవర్ ప్లాంట్లలో ప్రమాదాల లిక్విడేషన్ ఫలితంగా, లేదా క్రమం తప్పకుండా సంబంధం ఉన్న రేడియేషన్ మోతాదును స్వీకరించే ఫలితంగా, రేడియేషన్ ఎక్స్‌పోజర్ పొందిన వ్యక్తులలో... రేడియేషన్ అనారోగ్యం పరిణామాలతో పోరాడటానికి గుడ్ల యొక్క నిర్దిష్ట కూర్పు సహాయ పడుతుంది. గుడ్డు పదార్థాల ప్రధాన చర్య రోగనిరోధక శక్తిని పెంచడం, ఎముక మజ్జ యొక్క పనిని ఉత్తేజ పరచడం, ఇది ఎర్ర రక్త కణాల ఏర్పాటుకు కారణ మవుతుంది. పక్షి గుడ్ల కన్నా తాబేళ్ల గుడ్లలో పచ్చసొన ఎక్కువగా ఉంటుంది. ఒక తాబేలు గుడ్డులో 10 గ్రా ప్రోటీన్, 12 గ్రా కొవ్వు, 0.8 గ్రా కార్బోహైడ్రేట్లు, 70 గ్రా నీరు, 1.5 గ్రా బూడిద ఉంటుంది. పచ్చసొనలో విటమిన్లు ఇ, గ్రూపులు బి, ఎ, డి ఉంటాయి. మలేషియా వంటకాల్లో, తాబేలు గుడ్లు సాంప్రదాయ జాతీయ వంటకం. అట్లాంటిక్ మహా సముద్రం ద్వీపాలలో, స్థానికులు వెదురు ఆకులతో చుట్టబడిన గుడ్లను తిని మంటల మీద కాల్చుకు తింటారు. కొన్ని తీరప్రాంత తెగలు తాబేలు గుడ్డు నూనెను కరిగించి, ఆ తరువాత, ఆహారం కోసం ఉపయోగిస్తాయి. క్యూబా, శ్రీలంక, మలేషియాలో తాబేలు గుడ్డు వంటకాలు జాతీయంగా ఉన్నాయి. నిప్పు మీద వెదురులో కాల్చిన గుడ్లు, ఆమ్లెట్‌లు, సూప్‌లు కాల్చిన వస్తువులను తయారు చేయడంలో తాబేళ్లను విరివిగా వాడతారు. ఆహారం లేకుండా మాత్రమే కాకుండా, తాబేళ్లు నీరు లేకుండా కూడా చాలా కాలం జీవించ గలవు. వివిధ జాతుల తాబేళ్ల ఆయుర్దాయం ఒకదాని కొకటి భిన్నంగా ఉంటుంది. మారియన్ అనే తాబేలు 152 సంవత్సరాల వయస్సు వరకు, కొన్ని జాతులు అనుకూలమైన పరిస్థితులలో, 200 మరియు 300 సంవత్సరాల వరకు జీవించ గలుగుతాయి. నేడు ప్రపంచ వ్యాప్తంగా 300 జాతుల తాబేళ్లు ఉన్నట్లు రికార్డులు చెపుతున్నాయి. తాబేళ్లు మానవులకు అతి తక్కువ ప్రమాదకరమైన సరీసృపాలు. వీటిలో కొన్నింటిని ఇళ్లల్లో పెంచు కోవచ్చు. ఎంచుకున్న రకానికి సంరక్షణ, ఎలాంటి ఆహారం అవసరమో తెలుసుకొని, పోషించు కోవచ్చు.



# ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి భారతీయ మహిళ

బచేంద్రి పాల్ అనే సాధారణ హిమాలయ గ్రామ యువతి, అసాధారణమైన లక్ష్యాన్ని గమ్యంగా చేసుకొని, దేశానికి గర్వకారణంగా నిలిచింది. మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన తొలి భారతీయ మహిళగా ఆమె చరిత్రలో నిలిచారు. ఆమె పర్వతారోహణ కేవలం ఒక భౌతిక ప్రయాణం కాదు, అది ఆమె సంకల్పానికి, ధైర్యానికి, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఘనకథ. ఆమె జీవితం అనేకమంది యువతకు, ముఖ్యంగా యువతులకి, అసాధ్యమని కనిపించే కలలకూ రూపమివ్వాలనే సందేశాన్ని ఇస్తుంది. 1954 మే 24న ఉత్తరా ఖండ్ రాష్ట్రంలోని ఉత్తర కాశి జిల్లా నకురి అనే గ్రామంలో బచేంద్రి పాల్ జన్మించారు. ఆమె తండ్రి కిషన్ సింగ్ పాల్ ఒక చిన్న వ్యాపారి. తల్లి హన్స దేవి. ఐదుగురు పిల్లలలో బచేంద్రి మూడవది. బాల్యంలోనే ఆమెకు పర్వతాల పట్ల ప్రత్యేకమైన ఆకర్షణ ఉండేది. కొండల మీదకి ఎక్కడం, ప్రకృతిని అన్వేషించడం ఆమెకు చురుకైన అలవాటుగా మారి పోయింది. ఈ సాహస గుణమే ఆమెను ముందుకు నడిపించింది. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత డెహ్రాడూన్‌లోని డిఎవి కాలేజీలో ఎం.ఎ. పూర్తిచేశారు. ఆమెకు కేవలం చదువులో మాత్రమే కాదు, కరాటే, షూటింగ్ వంటి క్రీడల్లోనూ ప్రతిభ ఉంది. పర్వతారోహణలో ఆమెను అత్యుత్తమ శిక్షణ పొందేందుకు నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్, ఉత్తర కాశికి వెళ్లారు. అక్కడ ఆమెను అద్భుతమైన విద్యార్థిగా గుర్తించి పురస్కారాలు అందించారు. 1982లో గంగోత్రి × (21,900 అడుగులు) మరియు రుద్రగైరా (19,091 అడుగులు) శిఖరాలను అధిరోహించడం ద్వారా ఆమె తన సాహసాలకు నిజమైన ప్రారంభం ఇచ్చారు. ఈ విజయాలు ఆమెలో మరింత నమ్మకాన్ని పెంచాయి. 1984లో భారత ప్రభుత్వం "ఎవరెస్ట్ '84" అనే ప్రత్యేక పర్వతారోహణ దళాన్ని ఏర్పరచింది. మహిళలతో కూడిన ఈ బృందంలో బచేంద్రి పాల్ ఎంపికయ్యారు. అనేక వారాల పాటు జరిగిన శారీరక శిక్షణ, పరీక్షలు ఆమెకు సవాళ్లే అయినా, ఆమె సంకల్పాన్ని దిగమింగ లేక పోయాయి. చివరకు 1984 మే 23న %–% తన 30వ పుట్టినరోజు ముందు రోజు – బచేంద్రి పాల్ 29,032 అడుగుల ఎవరెస్ట్ శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి దేశానికి ఒక గర్వకారణమైన ఘనతను అందించారు. ఆమె ఈ ఘనత సాధించిన తొలి భారతీయ మహిళ మాత్రమే కాక, ప్రపంచంలో మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించిన ఐదవ మహిళగా కూడా గుర్తింపు పొందారు. ఈ యాత్ర అంత తేలికగా జరగలేదు. మంచు తుఫానులు, ఆకస్మిక వాతావరణ మార్పులు, కఠినమైన గాలులు ఆమెను పలుమార్లు వెనక్కి లాగినా, ఆమె లోపలి ధైర్యం, సంకల్పం ముందుకు నడిపించాయి. ఒకసారి శిఖరాన్ని చేరుకున్న తర్వాత, ఆమె కన్నీరు కార్చారు. అది గర్వ భరితమైన ఆనందానికి, దేశం కోసం చేసిన త్యాగానికి గుర్తుగా వెలిసిన కన్నీళ్లు. ఎవరెస్ట్ విజయంతో ఆమె జీవిత మార్గం పూర్తిగా మారింది. పర్వతారోహణ కేవలం ఆమె వ్యక్తిగత ప్రయాణంగా కాక, యువతకు స్ఫూర్తిగా మారే సాధనగా మారింది. టాటా స్టీల్ అడ్వెంచర్ ఫౌండేషన్ సంస్థకు ఆమె డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి, వేలాది మందికి శిక్షణ ఇచ్చారు. ఆమె ఆధ్వర్యంలో మహిళల ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమాలు, పర్వతారోహణ శిబిరాలు నిర్వహించ బడ్డాయి. 2008లో "మిషన్ గంగోత్రి" అనే ప్రచారం ద్వారా గంగోత్రి గ్లేసియర్ ప్రాంతంలో మహిళా సాధికారతపై అవగాహన కలిగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆమెకు అనేక గౌరవాలు, పురస్కారాలు అందించింది. 1984లో పద్మశ్రీ, 1986లో అర్జున అవార్డు, 1994లో నేషనల్ అడ్వెంచర్ అవార్డు, 2019లో పద్మ భూషణ్ వంటి ప్రతిష్ఠాత్మక బహుమతులు ఆమె ఘనతను చాటిచెప్పాయి. అంతేకాదు, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆమెకు "వీరతా పురస్కార్", "సాహస రత్న అవార్డు" లభించాయి. ఆమె జీవితానుభవాలను "ఎవరెస్ట్ – మై జర్నీ టు ది టాప్" అనే పుస్తకంగా కూడా రచించారు. ప్రస్తుతం ఆమె ప్రారంభించిన "బచేంద్రి పాల్ మౌంటెనీరింగ్ అండ్ అడ్వెంచర్ అకాడమీ" ద్వారా యువతకు శిక్షణనిచ్చేందుకు కృషి చేస్తున్నారు. బచేంద్రి పాల్ జీవితం ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా భారతీయ మహిళలకు ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది. ఆమె చూపించిన దారిలో నడవాలనే తపన అనేక మందిలో రగిలిపోతుంది. ఆమె చూపించిన అసాధారణ ధైర్యం, ఆత్మవిశ్వాసం, జాతిని గర్వపడేలా చేసిన సేవలు – ఇవన్నీ కలిపి ఆమెను భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిపాయి. ఆమె నామం, ఆమె సాధన, ఆమె విజయగాథ – ఇవన్నీ భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయి.



# దేశద్రోహుల భరతం పట్టాలి

జ్యోతి మల్హోత్రా పేరు ఇప్పుడు భారతదేశం అంతటా ప్రతిధ్వనిస్తుంది. ఆకర్షణీయ రూపురేఖలతో, చక్కటి ఉచ్చారణతో, మంచి వాగ్ధాటితో ఎంతటివారినైనా ఇట్టే ఆకర్షించే శక్తిసామర్థ్యాలు గల జ్యోతి మల్హోత్రా, పర్యాటక ప్రాంతాలకు దూసుకెవెళ్లి, వార్తా విశేషాలను కవర్ చేస్తూ వాటిని వీడియోల ద్వారా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ వీక్షకుల మన్ననలు పొందిన ట్రావెల్ యూట్యూబర్‌గా పేరు పొందింది. ఆమె ఇప్పుడు అనేక ఆరోపణలతో చిక్కుల్లోపడింది. ఆమె పాకిస్తానీ నెంబరు 1 గూఢచారిణి అని కొందరు అంటున్నారు. ఈ విషయం తెలిసిందే తడవుగా అందరూ దిగ్భ్రాంతికి గురయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్ సైనిక ఇంటలిజెన్స్ వర్గాల పరిశోధనా సంస్థలు అనేక విషయాలతోపాటు యూట్యూబర్ల కార్యకలాపాలపై కూడా విచారణ చేశాయి. ఈ సందర్భంగా యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా దేశద్రోహ కుట్రల ఆనువాళ్ళ చరిత్ర బయటపడినట్లు తెలుస్తోంది. మనదేశంలో బతుకుతూ తన ట్రావెలర్ యూట్యూబర్ వృత్తిలో భాగంగా అనేక ఆకర్షణీయమైన, కీలకమైన ప్రదేశాలను పర్యటిస్తూ, ముఖ్యమైన కట్టడాల వీడియోలు తీసి పాకిస్తాన్ రాయబార కార్యాలయంలో ముఖ్య అధికారులతో సంబంధాలు పెట్టుకొని, వారితో సంప్రదింపులు జరిపి మన దేశానికి చెందిన కీలక సమాచారం అందించిందని అందులోనూ సైనిక స్థావరాల సమాచారం కూడా ఉందట. ఇందుకు ప్రతిఫలంగా భారీ మొత్తంలో లంచం అందుకుంటూ వస్తుందట. ఇప్పుడు ఈ యూట్యూబర్‌ను భద్రతా బలగాలు తగిన ఆధారాలతో అరెస్టు చేసింది. ఆమెపై ఇంటరాగేషన్ ఇంకా జరుగుతున్నది. ఇంకా సంపూర్ణ సమాచారం వెల్లడి కావాల్సి ఉంది. ఆమెకు ట్రావెల్ విత్ జో అనే పేరుగల యూట్యూబ్ ఛానల్ ఉంది. ఆమె మొదట్లో హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో సంచరించింది. తాను హర్యానా, పంజాబీని అని పరిచయం చేసుకుంది. 33 ఏండ్ల ఈ యూట్యూబర్‌కు ఇప్పటికే 3 లక్షల 85 వేలకు పైగా ఖాతాదార్లు ఉన్నారు. ఆమె పర్యాటక వీడియోలకు ప్రజాదరణ దక్కింది. ఫలితంగా ఆమెలో తక్కువ సమయంలో అధిక ధనం, ఆస్తులు సంపాదించుకోవాలి అనే కోరిక పెరిగింది. దీనితో ఆమె తన వృత్తి ధర్మాన్ని వదిలిపెట్టి దేశంలో కీలక ప్రదేశాలు, కట్టడాలను వీడియోలు తీసి మన శత్రుదేశం పాకిస్తాన్ ఏజెంట్లుకు చేర వేసిందట. ఈ క్రమంలో పలు దేశాలను స్పెషల్ క్లాస్ విమానాల్లో పర్యటించింది. అమెరికా, చైనా, పాకిస్థాన్ వంటి పలు దేశాల్లోని విలాసవంతమైన హెూటళ్లలో ఉంటూ అక్కడ ఉన్న సీక్రెట్ స్థలాలు పర్యటించింది. ఆమె అందం, చురుకుదనం అన్నింటిని చూసి పాక్ సమాచార అధికారులు ఆమెను తమ ఏజెంటుగా వాడుకున్నారని పోలీసులు తెలిపారు. ఆమె తెగువతనం చివరికి ఆమెను ఏజెంటుగా చేసిందని కేసు దర్యాప్తులో ఉన్న ఎస్‌పి శశాంక్ కుమార్ సావన్ తెలిపారు. ఆమెకు ఉన్నత స్థాయిలో కనెక్షన్లు లేవని, రహస్య సమాచారం తెలిపే సరైన వనరులుకాని, వ్యక్తుల పరిచయాలు కాని లేనని పాక్ రహస్య గూఢవార సంస్థల అధికారులకు కూడా తెలుసు. అయితే ఆమెకున్న చొరవతో ఈ దిశలో ఆమెను తమ కీలక పాత్రధారిగా చేసుకోవచ్చునని నిర్ధారించుకుని ఆమెను రంగంలోకి దింపినట్లు తెలిసింది. పాకిస్తానీ అధికారులను ఏ విధంగా కలిశారనేది కీలక విషయం అయింది. ఆ దిశగా పరిశోధన సాగుతోంది. ఆపరేషన్ సిందూర్ తరువాత న్యూఢిల్లీలోని పాక్ హైకమిషనర్ కార్యాలయంలో ఆమె పాక్ అధికారి డానిష్ను కలిసింది. అంతకు ముందు ఆమె పలు సార్లు పాకిస్తాన్‌కు వెళ్లిరావడం, చివరికి పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా ఆమె అక్కడ ఓ అతిథి గృహంలో మకాం వేసి ఉండటం వంటి విషయాలను ఇప్పుడు మన ఇంటలిజెన్స్ వర్గాలు ఆరా తీస్తున్నాయి. ఆమెకు చెందిన పలు ఫోన్లు, యూట్యాబ్లు, ల్యాప్ ట్యాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫోన్‌లలో మారు పేర్లతో పాకిస్తాన్ రాయబార కార్యాలయం సిబ్బంది పేర్లు ఉన్నాయట. గత ఏడాది మార్చిలో ఆమె పాకిస్తాన్‌కు వెళ్లి వచ్చింది. పైగా పర్యాటకం మునుగులో ఓ వీడియో వెలువరించింది. అప్పట్లో ఆమె పాకిస్తాన్ పర్యటనలో భాగంగా తీసిన వీడియోలో ఆమె పాకిస్తాన్‌ను అదే పనిగా కొనియాడిందని భద్రతా అధికారులు గుర్తించారు. పాకిస్తాన్‌లో పర్యటించినప్పుడు. ఆమె 2023లో పది రోజుల పాటు పార్టీలు, విందులు, వినోదాలతో విలాసవంతంగా గడిపిందిట. అక్కడ ఆమె బస పర్యటనల బాధ్యతను అక్కడి కీలక వ్యక్తి అలీ ఆహవాన్ చూశారని వెల్లడైంది. దేశంలోని పలు ప్రాంతాలు ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్‌లో కూడా ఆమె యూట్యూబర్‌గా పర్యటించినట్లు కొందరు ప్రముఖులతో పరిచ యాలు పెంచుకున్నట్లు వెల్లడైంది. దేశంలో ఇప్పటికీ దాదాపు డజన్ కు పైగా రహస్య ఏజెంట్లు వివిధ ప్రాంతాలలో పట్టుబడ్డారు. పాకిస్తాన్ కు కీలక సైనిక రహస్య సమాచారం చేరవేతల అభియోగాలతో ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో పట్టుబడ్డ వారిలో ట్రావెటర్ యూట్యూబర్ జ్యోతి, ఇతరులు అనేకులు ఇప్పటివరకూ అరెస్టు అయ్యారు. వారిపై ఇంటరాగేషన్ జరుగుతుంది. పాకిస్థాన్ ఇరుగు పొరుగు రాష్ట్రాలు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన వారే ఈ పట్టుబడ్డవారిలో ఉన్నారని అధికారిక ప్రకటనలతో వెల్లడైంది. పహల్గాం ఉగ్రదాడి, తరువాత ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా ఇంటలిజెన్స్ వర్గాల నిఘాలో ఈ పాకిస్తాన్ ఏజెంట్లను అరెస్టు చేశారు. పంజాబ్ నుంచి ఆరుగురు, హర్యానా నుంచి ఐదుగురు, యుపి నుంచి ఒక్కరు ఇప్పటి వరకు పట్టుబడ్డారు. అన్వేషణ కొనసాగుతున్నది. అనేక రహస్య సమాచారం వెల్లడి కావల్సి ఉంది.

# కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలి






**పట్టణ పేదలకు ఉపాధి హామీ పని పెట్టాలి**

**ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈనెల 30న కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయండి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**బీబీనగర్, సూర్య ప్రతినిధి :** ఈనెల 30న గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి హామీ పని పెట్టాలని, ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు, పేదలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ( ఏఐఏడబ్ల్యూయు ) జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారం బీబీనగర్ మండల పరిధిలోని బీబీనగర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కార్మికులతో కలిసి ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రమును ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా పేదలు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేయడం వలన వామపక్షాల ఒత్తిడి మేరకు యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి వంద రోజుల పని గ్యారెంటీ చేస్తూ తీసుకొచ్చిన గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నదని అన్నారు. మరోపక్క పట్టణాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగర పంచాయతీల ఏర్పాటు పేరుతో గ్రామాలను విలీనం చేసి ఉపాధి హామీ పనిని బందు చేసి లక్షలాది మంది వ్యవసాయ కూలీలకు పని లేకుండా చేశారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రతి సంవత్సరం కూలీల సంఖ్య పెరుగుతుంటే బడ్జెట్లో నిధులు మాత్రం తగ్గిస్తున్నారని ఈ సంవత్సరం 2.50 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని అడిగితే రూ 86 లక్షల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీని అందులో పని చేస్తున్న కూలీలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, పని ప్రదేశంలో త్రాగునీరు , నీడకు టెంట్ , మెడికల్ కిట్టు వంటి సౌకర్యాలు కల్పించాలని, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట , పార , కొడవలి, గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, నాలుగు కిలోమీటర్ల దాటితే లోకల్ ఆటో చార్జీలు చట్ట ప్రకారం ఇవ్వాలని, ఆధార్ కార్డు ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతి రద్దు చేయాలని, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వాచర్లు, మెట్లను ప్రత్యేకంగా గుర్తించాలని, ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలని, మరణిస్తే 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, కార్మికులు పని అడిగినప్పుడు పని ఇవ్వకుంటే చట్టం ప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్స్ తో నిర్వహిస్తున్న ధర్నాలు ఉపాధి హామీ కార్మికులు, పేదలు ఎత్తున పాల్గొనాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి సునీత, ఉపాధి హామీ కార్మికులు దేవరుప్పల సత్యలక్ష్మి, బింగి లావణ్య, గుండగళ్ల లావణ్య, ఉడత నరసింహ, పేరబోయిన బాల్ నరసింహ, కుశంగల పుష్పమ్మ, సుక్క పద్మ, రాంపల్లి భాగ్య, గుండగల్ల దీపిక, కుక్కదూవ్ పద్మ, గంగాదేవి పద్మ, కశంగల రేణుక, కుశంగల కల, పొట్ట యాదగిరి, మంగ బాలయ్య, పొట్ట మైసమ్మ, పక్క లక్ష్మమ్మ, కమలమ్మ, అలివేలు, బాలమని పాల్గొన్నారు

# పేదింటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది





**విజయదశమి నాటికి గృహప్రవేశాలు జరగేలా చర్యలు తీసుకోండి**

**ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**

**804 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ**

**తుర్కయంజాల్, సూర్య ప్రతినిధి :** పేదలకు ఆవాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయాలని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి సూచించారు. విజయదశమి నాటికి ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసి లబ్ధిదారులు గృహప్రవేశం చేయాలన్నదే ప్రభుత్వం ఉద్దేశమని స్పష్టం చేశారు.అబ్దుల్లాపూర్ మెట్ మండలం మరియు పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీల పరిధిలో ఎంపికైన 804 మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి సొంతింటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో ఆ హామీ నెరవేరుస్తున్నాం అన్నారు.గత 10 సంవత్సరాలుగా పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు కాకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించిన మల్‌రెడ్డి రంగారెడ్డి కెసిఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలకు ఖాళీ హామీలు ఇచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ చేసే విధానాన్ని చేపట్టింది అని తెలిపారు.ప్రతి ఇంటికి రూ. 5 లక్షల నిధులు నాలుగు దశలలో విడుదల కాబోతున్నాయని, 66 గజాల స్థలంలో నిర్మాణం జరగాల్సిందిగా స్పష్టం చేశారు. మూడు నెలల్లోగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అవకతవకలకు తావు ఉండకూడదు.లబ్ధిదారులు ఇంటిని నిర్మించుకునేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవాలి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పూర్తిగా రాజకీయాలకు అతీతంగా అమలవుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెరగనున్న భూముల ధరలు

**హైదరాబాద్ :** తెలంగాణలో రియల్ ఎస్టేట్ వృద్ధితో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. అయితే ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం తక్కువ విలువలు ఉండటంతో సర్కార్ ఆదాయానికి గండి పడుతోంది. ఈ వ్యత్యాసాన్ని తగ్గించి, ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను సవరించాలని నిర్ణయించింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ దీనిపై చర్చించింది. ప్రైవేట్ ఏజెన్సీ నివేదిక ఆధారంగా, పెంపు శాస్త్రీయంగా ఉండాలని సూచించారు. త్వరలోనే పెంపుపై తుది నిర్ణయం వెలువడనుంది.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అయితే మారు మూల పల్లెల్లోనూ ఎకరం లక్షల్లో పలుకుతుండగా.. ప్రభుత్వ రికార్డుల్లోని వాటి విలువలు తక్కువగా ఉంటుంది. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ వాల్యూ మధ్య వ్యత్యాసాన్ని తగ్గించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు వేగంగా అడుగులు వేస్తోంది.ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన వనరుల సమీకరణ సమావేశంలో భూముల విలువ పెంపుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు. దీనితో రాష్ట్ర స్థాయిలో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ సమావేశమై ఈ అంశంపై చర్చించింది. గతంలోనే ఒక ప్రైవేట్ ఏజెన్సీతో భూముల విలువ పెంపుపై అధ్యయనం చేయించిన ప్రభుత్వం, ఆ నివేదిక ఆధారంగా ఆదాయాన్ని పెంచే మార్గాలను పరిశీలించాలని రిజిస్ట్రేషన్ శాఖకు సూచించింది. పలు దఫాలు సమావేశమైన అధికారులు తమ అభిప్రాయాలను



ప్రభుత్వానికి నివేదించారు. రకరకాల కారణాలతో వాయిదా పడుతూ వస్తున్న ఈ విలువ పెంపుపై త్వరలోనే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. తాజాగా నివేదిక ఇవ్వాలని కోరడంతో పెంపు ఖాయమనే చర్చ జరుగుతోంది.రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ చైర్మన్‌గా, జాయింట్ ఐజీ కన్వీనర్‌గా వ్యవహరించే లో సీసీఎల్ఏ కార్యదర్శి, ఇతర శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ భూముల మార్కెట్ విలువలను సమీక్షించి, అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది. మంగళవారం రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో సీవీఏసీ సమావేశమై మార్కెట్ విలువలపై చర్చించింది. త్వరలో మరోసారి సమావేశమై పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. భూముల విలువలను ఎంత పెంచాలనేది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలని, అయితే ఈ పెంపు శాస్త్రీయంగా ఉండాలని థర్డ్ పార్టీ ఏజెన్సీ తన నివేదికలో పేర్కొంది.అధికారులు తయారు చేసిన నివేదిక శాస్త్రీయంగా ఉందా, భూముల వాస్తవ ధరలకు, పుస్తక విలువలకు మధ్య ఉన్న వ్యత్యాసం ఎంత, దానిని సవరించాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, శాస్త్రీయంగా పెంచడం వల్ల కలిగే ప్రయోజనాలు వంటి అంశాలపై ఏజెన్సీ తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఈ నిర్ణయం ప్రభుత్వానికి అదనపు ఆదాయాన్ని సమకూర్చడమే కాకుండా.. భూముల మార్కెట్ విలువలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా తీసుకురావడంలో సహాయపడతాయని అధికారులు భావిస్తున్నారు.

## కుంట్లూరు రోడ్డుప్రమాదం దురదృష్టకరం

**అక్రమ నిర్మాణాలను 24 గంటల్లో తొలగించాలి**

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**తుర్కయంజాల్, మే 22 (సూర్య ప్రతినిధి):** రంగారెడ్డి జిల్లా కుంట్లూరులో బుధవారం ఉదయం చోటుచేసుకున్న ఘోర రోడ్డుప్రమాదం ప్రాణనష్టం కలిగించిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ ఘటనపై స్పందించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రమాద స్థలాన్ని సందర్శించి, మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “రోడ్డుప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహించకూడదు. ప్రజల ప్రాణాలు విలువైనవి. రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి” అని పేర్కొన్నారు.

**అధికారులకు కఠిన ఆదేశాలు:**

ప్రమాదానికి కారణమైన రహదారి ఇరువైపులా ఉన్న అక్రమ నిర్మాణాలను 24 గంటల్లోపే తొలగించాలని రెవెన్యూ, మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎవరు అడ్డుకున్నా కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. హయత్‌నగర్ నుంచి కుంట్లూరు, పసుమాముల మీదుగా ఓఆర్‌ఆర్ వరకూ ప్రయాణించే వాహనదారులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. రోడ్డు భద్రతను పెంచే మార్గంలో ఒక్క అక్రమ నిర్మాణానికీ కూడ మినహాయింపు ఉండదు, అని ఎమ్మెల్యే మల్ రెడ్డి హెచ్చరించారు. ప్రాంతంలోని పరిస్థితులపై సమగ్ర సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, అధికారులతో కలిసి భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు తలెత్తకుండా నివారికల పథకాన్ని రూపొందించాలని సూచించారు.

## యువజన సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు



**సంస్థాన్ నారాయణపుర్, సూర్య ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలో శ్రీ శంకరానంద స్వామి ఆశీస్సులతో యువజన సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామివారికి అభిషేకం నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భాగ్యరెడ్డి వర్మ కృషి మరువలేనిది

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



భాగ్యరెడ్డి వర్మ కృషి మరువలేనిదని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ ఈ.డి. చాతరాజుల దుర్గాప్రసాద్ తదితర అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం భాగ్యరెడ్డి వర్మ విశేష కృషి మరువలేనిదని అన్నారు. బాల్య వివాహాలు, అంటరానితనం, దేవదాసి, జోగిని వ్యవస్థలను రూపుమాపేందుకు పోరాటం చేశారని తెలిపారు. దళిత ఉద్యమ పితామహుడుగా, సంఘసంస్కర్తగా భాగ్యరెడ్డి వర్మ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. మహానుభావుల జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని వెల్లడించారు. ఇలాంటి మహనీయుల చరిత్ర, త్యాగాలను భావితరాలకు అందించడం బాధ్యతగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితం సుఖ సంతోషాలతో గడపాలి




**సూర్య, మందమర్రి :** శేష జీవితం సుఖ సంతోషాలతో గడపాలని మందమర్రి ఏరియా ఎస్ ఓ టు జి ఎం విజయ ప్రసాద్ అన్నారు. గురువారం కార్పొరేట్ సివిల్ జీఎం టి సూర్యనారాయణ మందమర్రికి వచ్చిన సందర్భంగా ఘనంగా ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం వెంకటరమణ, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, పీఎం శ్యాంసుందర్, ఏరియా రక్షణ అధికారి రవీందర్, డీజీఎం (ఐ ఈ డి) రాజన్న, సివిల్ ఎస్సీ రాము, జయప్రకాశ్, డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్ వి ఎస్ ఆర్ కె ప్రసాద్ తదితరులు పూలమాలలు, శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31న పదవి విరమణ సూర్యనారాయణ పదవీ విరమణ పొందుతున్న దృశ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. ఏ సంస్థలో విధులు నిర్వహించిన పదవీ విరమణ పొందడం సహజమేనని అన్నారు. ఇకనుండి శేష జీవితాన్ని మనుమలు, మనుమరాళ్ళు, భార్యా, పిల్లలతో ఆనందంగా గడపాలని కోరారు.

## తాగునీటి సమస్యకు పైప్ లైన్ త్వరలోనే పూర్తి చేస్తాం : కార్పొరేటర్ హామీ



**హయత్ నగర్, సూర్య ప్రతినిధి :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గానగర్ కాలనీలో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలతో చర్చించి త్వరితగతిన పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామని డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. కాలనీలో పెరిగిన జనాభాకు అనుగుణంగా తాగునీటి అవసరాలు తీరడం లేదని గుర్తించిన కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కార్పొరేటర్‌ను వారి నివాసంలో కలసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనకు మా ప్రాధాన్యం ఉంటుంది. కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు అధికారులు, ఇంజనీరింగ్ విభాగంతో సమన్వయం చేసి ప్రణాళిక ప్రకారం పనులు చేపడతాం అని తెలిపారు. కార్పొరేటర్ స్పందనపై కాలనీవాసులు సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరిత కాలంలో తాగునీటి పైప్‌లైన్ ఏర్పాటు పూర్తవుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, అధ్యక్షులు బీరప్ప యాదవ్, సంఘ సభ్యులు కామోజీ శ్రీనివాస్ నాయి, సావిత్రమ్మ, పుష్పలత, స్వాతి, మంజులత, కాలనీవాసులు పాల్గొన్నారు.

## శ్రీ బీరప్ప దేవి కామరాతి దేవి కల్యాణ మహోత్సవం

**కొత్తకుర్మ సత్తయ్యకు ఆహ్వానం**




**తుర్కయంజాల్, మే 22 (సూర్య ప్రతినిధి):** తుర్కయంజాల్ టీజీకాబ్ వైస్ చైర్మన్ మరియు డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య నివాసంలో బుధవారం బాలాపూర్ కురుమ సంఘం ప్రతినిధులు సమావేశమయ్యారు. జూన్ 2న జరగనున్న శ్రీ బీరప్ప దేవి %-% కామరాతి దేవి కల్యాణ మహోత్సవంకి ఆయనను ప్రత్యేక అతిథిగా ఆహ్వానిస్తూ, ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మహోత్సవ విశిష్టతను వివరించారు. ప్రతి సంవత్సరం శ్రీ బీరప్ప దేవి మరియు కామరాతి అమ్మవారి కల్యాణం శ్రద్ధా భక్తులతో నిర్వహించబడుతుందని, ఈ పండుగ కురుమ తల్లి సంఘానికి ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ఎంతో ప్రాధాన్యం ఉన్నదని వారు తెలిపారు.కల్యాణ మహోత్సవాన్ని లక్షలాది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని, ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఉత్సవ సందర్భంలో పల్లకీ సేవ, కళాశాల రథోత్సవం, అన్నదానం, సంప్రదాయ నృత్యాలు, సంగీత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.కురుమ సామాజిక భద్రతపై చర్చ సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్య మాట్లాడుతూ, కురుమ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి అవసరమైన ప్రతి విషయంలో తనపరంగా చేయూతనిస్తానని హామీ ఇచ్చారు. మన సంప్రదాయాలు, దేవతల ఉత్సవాలు భవిష్యత తరాలకు మన సంస్కృతిని అందించే వేదికలు. ఈ తరహా కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు, విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కొంద్రు మల్లేష్, గుండ్ల రమేష్, మేకల మల్లేష్, ధనాజ్, బండారి మనోహర్, మేకం సంజీవ, సత్యనారాయణ, రావుల మల్లేష్, జేత్త శ్రీకాంత్, కొండలు రావుల మహేందర్, రావుల లింగం, కిష్టపురం సత్తయ్య, జేత్త రవి, తుర్కయంజాల్ కురుమ సంఘం అధ్యక్షుడు వస్పరి బాబాయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవము



**సూర్య ప్రతినిధి, చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఎం ఆర్ ఆర్ గార్డెన్ 2 నందు సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవమునకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష్మీ దంపతులు లక్కారం గ్రామంలో కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.
దేవాలయ కమిటీ గౌరవ ధ్యక్షులు లందగిరి భీమయ్య శాలలతో ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,దుబ్బాక శశిధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,కాసర్ల శ్రీనివాసరెడ్డి మంజుల, పాశం సంజయ్ బాబు దుబ్బాక ఆకాష్ రెడ్డి, ఆకుల ఇంద్రసేనారెడ్డి, మునుకుట్ల మల్లేశం గౌడ్,లందగిరి వెంకటేశం,కానుగు శేఖర్,ఆకుల ధర్మయ్య,పాశం రఘుపతి,కుడుముల బసవ రెడ్డి, కానుగు సతీష్,పాలెం సుమన్,నందగిరి అరుణ్ కుమార్,సాయికుమార్,విష్ణు,కానుగు ప్రవీణ్,సోమనబోయిన శివశంకర్,పెద్దిరెడ్డి శ్రీను గ్రామ ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైదేహి నగర్ పార్కులో ఓపెన్ జిమ్ ప్రారంభం - కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి రూ.50,000 విరాళం**



**ఎల్.బి నగర్, సూర్య ప్రతినిధి :** బి.యన్. రెడ్డి డివిజన్ పరిధిలో వైదేహి నగర్ కాలనీ అభివృద్ధిలో భాగంగా రూ.10 లక్షల వ్యయంతో స్వామి వివేకానంద పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలను జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలియజేసి, పార్కు అభివృద్ధికి తీసుకున్న చొరవపై అభినందనలు తెలిపారు. జిమ్ ప్రారంభోత్సవ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి ఓ నిరంతర ప్రక్రియ. ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కారమవుతూ, అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. సీనియర్ సిటిజన్స్ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, కార్పొరేటర్ తన వ్యక్తిగత నిధుల నుండి రూ. 50,000 విరాళాన్ని వైదేహి నగర్ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి అందజేశారు. ఈ మొత్తాన్ని సంఘ అధ్యక్షుడు సిహెచ్ మల్లేశం మరియు కోశాధికారి జయరామ్ శర్మలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పిహెచ్. వెంకటేశ్వర్లు, జై కిషన్ రావు, శివరాం ప్రసాద్, నామ కోటేష్, నరసింహారెడ్డి, జంగారెడ్డి, సురేష్, శ్రీమతి సుజాత, డాక్టర్ రాజగోపాల్, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే సీనియర్ సిటిజన్ అసోసియేషన్‌కి చెందిన వెంకటేశ్వరరావు, రామన్ చౌదరి, అప్పారావు, జైరామ్ శర్మ మరియు పార్టీ నాయకుడు సురేష్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

## వరద నీటి వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న కాలనీలను పరిశీలించిన కార్పొరేటర్ నర్సింహ గుప్తా

**బాధితులకు తక్షణ సహాయం కల్పించాలని అధికారులను ఆదేశించిన కార్పొరేటర్**





**ఎల్. బి నగర్, సూర్య ప్రతినిధి :** గత రాత్రి చోటుచేసుకున్న భారీ వర్షానికి చైతన్యపురి డివిజన్‌లోని ఫణిగిరి, బాబు కాంప్లెక్స్ మరియు న్యూ దిల్‌సుఖ్ నగర్ కాలనీల్లో ఇళ్లలోకి వరద నీరు చేరిన విషయం తెలుసుకున్న స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహ గుప్తా గురువారం ఉదయం ఆయా ప్రాంతాలను సందర్శించారు. బాధితులను పరామర్శించి, జిహెచ్ఎంసి మరియు వాటర్ బోర్డ్ అధికారులతో కలిసి తిరిగి, సమస్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. వరదనీరు, సీవెజ్ వాటర్ వల్ల కలిగిన దుర్గంధాన్ని తొలగించాలి. శానిటేషన్ పనులను వేగవంతం చేయాలి, అని డిప్యూటీ కమిషనర్ సుజాత కు ఆదేశించారు. ఈ పర్యటనలో వాటర్ బోర్డు జీఎం బలరామరాజు, డీజీఎం రవివర్మ, జిహెచ్ఎంసి శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య పాల్గొన్నారు. కాలనీవాసులు అజయ్, నరేందర్ రెడ్డి, రాంబాబు, రాజేశ్వర్ రావు, పద్మిని, స్వప్నలు, బీజేపీ నాయకులు నవీన్ యాదవ్, నరేందర్ రెడ్డి, రాజేష్, అంజి, మధు, ప్రకాష్ తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

## స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఎన్నిక

**-జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా మారగాని లక్ష్మీనారాయణ, కోనేసి శ్రావణి నాయుడు**



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** ప్రత్యేక విద్య ఉపాధ్యాయుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా మారగాని లక్ష్మీనారాయణ కార్యదర్శిగా కోనేసి శ్రావణి నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాలలో జరిగిన ప్రత్యేక ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రత్యేక ఉపాధ్యాయులకి ప్రభుత్వం నుంచి రావాల్సిన సదుపాయాలు హక్కుల సాధనకై కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం శివకుమార్ టీ రవికుమార్ కోశాధికారి వై సూరయ్య ఉపాధ్యక్షులు వి వీరన్న సంయుక్త కార్యదర్శి పి నరేష్ గౌరవ సలహాదారులు ఇ నరేష్ ఎం కృష్ణయ్య ఎన్ మహేష్ ఎం చంద్రావతి
ఇతర ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భార్యను చంపిన భర్త

**పెళ్లి అయిన 30 రోజులకే భార్యను చంపిన భర్త**

**శారీరకంగా సహకరించకపోవడం వల్లనే ఈ దారుణానికి కారణం**

**భార్యని చంపిన భర్తను అరెస్ట్ చేసిన మద్దూర్ మండల పోలీసులు:డీఎస్పీ లింగయ్య**




**మద్దూర్, మే 22:-** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని ఏక్కమేడు గ్రామంలో నూతనంగా పెళ్లయిన నవ వధువు 30 రోజులకే నిండు నూరేళ్లు నింపుకున్న సంఘటన గత 19 తేదీన వెలుగులోకి వచ్చింది. నారాయణపేట జిల్లా డిఎస్పి లింగయ్య వివరాల ప్రకారం మరణించిన నవ వధువు తండ్రి కుశలయ్య ఫిర్యాదు ప్రకారం తన కూతురు పూజ (19)ను ఉమ్మడి మద్దూరు మండలం ఎక్కమేడు గ్రామానికి చెందిన స్వామి (20)తో సుమారుగా 30 రోజుల క్రితం పెళ్లి జరిగిందని,కొన్ని రోజులు భార్యాభర్తలు మంచిగానే ఉన్నట్టు తెలిపారు.పూజ తమ అమ్మగారు ఊరు నుండి 10 రోజుల తర్వాత భర్త ఇంటికి రావడం జరిగిందని ఇందులో భాగంగానే పూజను తన భర్త స్వామీ తనకు శరీరకంగా అవకాశం ఇవ్వలేదని క్షణికావేషం భావంతో గొంతు నలిపి చంపడం జరిగిందని అంతకుడి విచారణలో తెలియడం జరిగిందని అన్నారు.మెడికల్ రిపోర్టు ప్రకారం కూడా మరణించిన నవవధువు పూజ గొంతుకు ఇరు ప్రక్కల గాయాలు ఉన్నట్టు డిఎస్పి తెలిపారు.ఈ కేసును కోస్గి సీఐ సైదులు, మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ విచారించి నిందితున్ని పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

# భారతదేశానికి ప్రత్యామ్నాయం సోషలిజం

## ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్




**చౌటుప్పల్, సూర్య ప్రతినిధి :** భారతదేశానికి ప్రత్యామ్నాయ శక్తిగా సోషలిజమే, సోషలిజం ఆశయాల సాధన కోసం విద్యార్థి లోకం కృషి చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అన్నారు.... గురువారం రోజున చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చందన హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా శిక్షణ తరగతులు రెండో రోజు ప్రపంచంలో సోషలిజం క్లాస్ ను కడిగళ్ల భాస్కర్ బోధించారు, రెండో క్లాసును మతం మతోన్మాదం క్లాస్ ను గడ్డం వెంకటేష్ బోధించడం జరిగింది,క్లాస్ ప్రారంభ సూచికంగా భగత్ సింగ్ చేగువేరా చిత్రాలను, పూలమాల వేసి, నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ.... భారతదేశానికి ప్రత్యామ్నాయ శక్తిగా సోషలిజమే, భారత దేశంలో కులం, మతం పేరుతో రాజకీయం చేస్తే కొన్ని రోజులకే పతనమైతాన్ని ప్రపంచం మొత్తం యువత కూడా ఈరోజు సోషలిస్టు దేశాలైనటువంటి చైనా, వియత్నం చుట్టూ తిరుగుతున్నారని , కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం తన పూర్తి అధికారాన్ని మతం పేరుతో అడ్డం పెట్టుకొని కాలం కడుతుందని, మతాల పేరుతో అడ్డుపెట్టుకొని తన రాజకీయాన్ని కొనసాగితోని ప్రయత్నం చేస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వం కుప్పకూలే రోజులు దగ్గర పడ్డాయని, బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత మతాల మధ్య చిచ్చు పెడుతూ మన దేశాన్ని కూడా మతరాజ్యంగా చేయాలని కుట్రలు చేస్తున్నారు భారతదేశం అనేది భిన్నత్వంలో ఏకత్వం మన దేశాన్ని మతకలహాలుగా సృష్టించాలని ప్రయత్నం చేస్తా ఉన్నది, మతం పేరు వాడుకుని దళితుల,మహిళల, కార్మికుల,విద్యార్థుల మీద దాడులు జరుగుతాయని, కేంద్ర ప్రభుత్వం తన ఏజెండను విద్యార్థి లోకంలో అమలు చేయడానికి నూతన విద్యా విధానం తీసుకువచ్చింది, ఈ విద్యా విధానాన్ని వ్యతిరేకంగా విద్యార్థులకు పోరాడాలని అదేవిధంగా విద్యార్థులు స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజ లక్షణాలు కలిగినటువంటి ఎస్ఎఫ్ఐ జెండాను తెల్లని చుక్కలు ఎర్రని చుక్క కాపాడడం కోసం నిరంతరంగా కష్టపడాలని ఈ దేశంలో చదువుకున్న అందరికీ సమానమైనటువంటి విద్య ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పోరాటాలు నిర్వహించాలని అదేవిధంగా అందరికీ సమానమైనటువంటి స్వాతంత్రం కోసం, బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై వ్యతిరేకంగా పోరాడాలని ఈ దేశానికి ప్రత్యేకమైన శక్తిగా సోషలిజమే సాధించడం కోసం విద్యార్థులకు అందరు కూడా పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియ రాజు జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు జిల్లా సహాయ కార్యదర్శి తీగుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్, మైసూర్ నరేందర్, జిల్లా నాయకులు గాయత్రి,వరుణ్,నందు,సాయి,సాయి,విక్రమ్ ప్రశాంత్ శివతదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా హనుమాన్ శోభయాత్ర



**రామడుగు, సూర్య ప్రతినిధి:** రామడుగు మండల కేంద్రంలో గురువారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ జయంతి వీర హనుమాన్ శోభాయాత్ర వైభవంగా సాగింది. తరలివచ్చిన భక్తులతో దారి పొడవునా జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో భక్తులు హోరెత్తించారు. షాబ్రం గుడి వద్ద ప్రత్యేక పూజల తర్వాత వీర హనుమాన్ శోభయాత్ర ప్రారంభమైంది.బైక్ ర్యాలీతో విద్యానగర్ శివాజీ బొమ్మ వద్ద నుండి షాబ్రం గుడి వద్ద వరకు శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హనుమాన్ భక్త బృందం, వివిధ గ్రామాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సొంత నిధులతో రోడ్డు గుంతలు పూడ్చిన మాజీ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కసిరబోయిన లింగయ్య యాదవ్



**వలిగొండ, సూర్య ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామం నుండి మత్స్యగిరి గుట్టకు వెళ్ళే దారిలో రోడ్డు గుంతలు ఉండటంతో ఆరూర్ గ్రామ యాదవ సంఘం అధ్యక్షులు మాజీ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ కసిరబోయిన లింగయ్య యాదవ్, సొంత నిధులతో 3 ట్రిప్పుల మట్టి పోసి గుంతలు పూల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కసిరబోయిన నరసింహా, సాయిమల్లు, సోమయ్య,మహేష్ ,మనినందన్, జక్కిడి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి



**చౌటుప్పల్, సూర్య ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామంలో రైతు వేదిక దగ్గర రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా పారా లీగల్ వాలంటరీ దబ్బటి శేఖర్ రైతులకు కుమారుల నుండి భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యల గురించి 60 సంవత్సరాల వయసు ఉన్న వారందరూ వయవృద్ధుల పౌరుల నిర్వహణ , రక్షణ, సంక్షేమ చట్టం -2007 ఉన్నదని కుమారులు బాగోగులు చూడకుండా ఇబ్బందులు గురి చేస్తే వయోవృద్ధుల పౌరుల నిర్వహణ ,రక్షణ, సంక్షేమ చట్టం -2007 ప్రకారం ఆర్డీఓ కు ఫిర్యాదు చేయాలని అక్కడ మీకు న్యాయం జరగకపోతే కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలని వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567 కాల్ చేయాలని తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి ఏ డి ఏ వెంకటేశ్వర్ రావు , మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , పిఏసిఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య , శాస్త్రవేత్తలు , ఏఈఓ మస్క్ శంకరయ్య , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి , శ్రీకాంత్ కుంట్లగూడెం, నేలపట్ల, జై కేసారం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలలో జ్ఞాన జ్యోతి కోచింగ్ విద్యార్థుల ప్రభంజనం

వనపర్తి సూర్య ప్రతినిధి : ఆలిండియా సైనిక్ స్కూల్ తుది జాబితా ఫలితాలలో వనపర్తి పట్టణానికి చెందిన జ్ఞాన జ్యోతి సైనిక్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. చిత్తూరు జిల్లా కలికిరి సైనిక్ స్కూల్ లో బాలికలతో కలిపి విడుదల చేసిన తుది జాబితా ఫలితాలలో వనపర్తి జ్ఞాన జ్యోతి కోచింగ్ సెంటర్ లో 6 మంది విద్యార్థులు 300 గాను 260 కి పైగా మార్కులతో ఎంపిక కావడం ఈ ప్రాంత వాసులు గర్వ కారణంగా చెప్పుకుంటున్నారు. గత 12 సంవత్సరాలుగా వనపర్తి జ్ఞాన జ్యోతి సైనిక్ కోచింగ్ సెంటర్ నుండి ప్రతి ఏడాది 10 నుండి 15 మంది చొప్పున మ్యాథ్స్ లో 8 మంది విద్యార్థులు 150 కి 150 సాధించడం విశేషం ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశానికి ఎంపికవుతూనే ఉన్నారు. తాజాగా గురువారం కలికిరి సైనిక్ స్కూల్ విడుదల చేసిన తొలి జాబితాలో జ్ఞాన జ్యోతి సైనిక్ కోచింగ్ సెంటర్ నుండి 99 % మంది విద్యార్థులు క్వాలిఫై కావడం లో ఇందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి, కరస్పాండెంట్ ఓమేష్ రెడ్డికి,సహకరించిన పిల్లల తల్లిదండ్రులకు కోచింగ్ సెంటర్ అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు..

## నేడు గ్రామపంచాయతీ మడిగెలు వేలంపాట పంచాయతీ కార్యదర్శి

**సంస్థాన్ నారాయణపూర్, సూర్య ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ మడిగెలు శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు డి ఎల్ పి ఓ సమక్షంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్నటువంటి ఆరు మడి గె లకు వేలంపాట నిర్వహించబడును. కావున ఇట్టి వేలంపాటలో ఆసక్తి గలవారు పాల్గొనుటకు నేడు ఉదయం 11:00 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్దకు రావలసిందిగా ఆహ్వానిస్తున్నాను..

## ఫోన్ రికవరీలో టాప్

**హైదరాబాద్ :** గతంలో ఫోన్లు చోరీకి గురైతే అంతే సంగతి. వాటి గురించి మరిచిపోవాల్సి వచ్చేది. కానీ గత కొంతకాలం నుంచి ఈ పరిస్థితిలో మార్పు వచ్చింది. చోరీకి గురైన సెల్‌ఫోన్లను అధికారులు రికవరీ చేస్తున్నారు. చోరీ అయిన మొబైల్స్ రికవరీలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఈ విషయాన్ని సీఐడీ డైరెక్టర్ జనరల్ శిఖాగోయల్ వెల్లడించారు. ఈ నెల 19 వరకు 78,114 ఫోన్లను అధికారులు రికవరీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 11,879 మొబైల్స్ తొలి స్థానంలో నిలవగా, 10,385 ఫోన్లతో సైబరాబాద్ కమిషనరేట్, 8,681 సెల్‌ఫోన్ల రికవరీతో రాచకొండ కమిషనరేట్లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. దేశంలో సెల్‌ఫోన్ల చోరీ సంబంధించి కేంద్ర ప్రభుత్వం పోర్టర్ ఏర్పాటు చేసింది. 'సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్(సీఈఐఆర్)' పేరుతో కేంద్ర టెలికం మంత్రిత్వశాఖ ప్రత్యేక పోర్టల్ ఏర్పాటు చేసింది. దీనికి సంబంధించిన వివరాలను పోలీసుశాఖకు, సైబర్ శాఖలకు లింక్ చేశారు. సెల్‌ఫోన్ చోరీకి గురైతే బాధితుడు ఆన్‌లైన్లోగానీ, పోలీస్‌స్టేషన్లో గానీ ఫిర్యాదు చేస్తే ఆ మొబైల్ ఐఎంఈఐ (ఎఓఇఎ) నంబర్ ద్వారా ట్రేస్ చేస్తున్నారు. అలా ట్రాక్ చేసిన సెల్ఫోన్లు లోకేష్ ఆధారంగా రికవరీ చేస్తున్నారు. అలా రికవరీ చేసిన సెల్‌ఫోన్లను ఓ కార్యక్రమం నిర్వహించి వాటి సంబంధిత యజమానులకు పోలీసులు అందిస్తున్నారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు వెబ్‌సైట్లో ఫిర్యాదు చేయవచ్చు అని శిఖాగోయల్ తెలిపారు.

# ఓ శ్రామిక జీవి..!

**ఆలేరు, సూర్య ప్రతినిధి:**



ప్రకృతి వైపరీత్యమై కాటేసినా...
రుధిరాన్ని చెమటధారలుగా మార్చి
అద్దైర్య పడని నడకలతో బీడుబడిన
భూముల్లో పచ్చని పైరులను
పండించిన ఓ కృషీవల నీకు
వందనాలు ఓ శ్రామిక జీవి..!
అర్ధరాత్రి అపరాత్రి అనక
రోగమొచ్చినా నొప్పులొచ్చినా...
చట్టమొచ్చినా పక్కమొచ్చినా...
పచ్చని పైరు గొంతెండిన ప్రతిసారి గొంతు
తడుపతూ
కోత కోసే సమయానికి అనుకోని అతిధిలా
వడగళ్ల. వాన వచ్చి చేతికి వచ్చిన
పంటను మింగేసి నప్పుడు కన్నీళ్ళను కను
రెప్పల మాటున దాచుకొని
నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న నీకు
వందనాలు
ఓ శ్రామిక జీవి..!
ఆరుగాలం కష్టించి
పంటను కంటికి రెప్పలా కాపాడుకొని
పంటనంతా విపణికి తరలిస్తే
అధికారుల నిర్లక్ష్యంతో
లారీల కొరత,గన్నీ సంచుల కొరత వల్ల
ధాన్యం కాంట అటకెక్కి కూర్చొగా...
విశాదమంతా గుండెలో ఒంపుకుని
కన్నీళ్ళను కను రెప్పల మాటున దాచుకొని
నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న నీకు
వందనాలు
ఓ శ్రామిక జీవి..!

పొలాల నడుమ
పురుగుబూషిల నడుమ
కాలం గడిపేస్తూ
కష్టపడి తాను పస్తులు
వుంటు
,మనకు అన్నం ముద్ద
నోట్లోకి అందిస్తున్న
నీకు వందనాలు ఓ శ్రామిక జీవి..!

ప్రకృతి వైపరీత్యమై కాటేసినా
మట్టినే నమ్ముకుని...
తొలకరి జల్లుకై ఎదురుచూసే
ధైర్యానికి నీకు వందనాలు ఓ శ్రామిక
జీవి..!

రైతే రాజుగా, రాజసంగా నిలవాలి
అలాంటి పరిస్థితులు మన కళ్ళముందే
కదలాడాలి
అని కోరుకుంటు... మంజుల పత్తిపాటి.

రచన: మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ
డైరెక్టర్.
యాదాద్రి భువనగిరి జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.
చరవాణి 9347042218.

## డీఎడ్ కోర్సుకు మళ్లీ పూర్వ వైభవం

**నిజామాబాద్ :** డీఎడ్ కోర్సుకు మళ్లీ పూర్వ వైభవం వచ్చింది. ఈ కోర్సు పూర్తి చేసిన వారు తక్కువగా ఉండటం, సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టు లు ఎక్కువగా ఉండటంతో ఎక్కువ మంది అభ్యర్థులు అటువైపుగా ఆసక్తి చూపుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను 70% ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయ డం, 30% మాత్రమే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయడంతో ప్రతీ డీఎస్సీలోనూ ఎస్జీటీ ఖాళీలు ఎక్కువ గా ఉంటున్నాయి.తాజాగా 2024లో ప్రభుత్వం 11వేలకు పైచిలుకు టీచర్ పోస్టులను భర్తీ చేయగా, అందులో 7 వేలకు పైగా ఎస్జీటీ పోస్టులే ఉండ టం గమనార్హం. ఈ నేపథ్యంలో డీఈడీ కోర్సుకు డిమాండ్ పెరిగింది. డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీఎడ్) కోర్సుల్లో అడ్మిషన్లకు నిర్వహించే డీఈఈసెట్ పరీక్ష ఈ నెల 25న జరగనుంది.ఈ అర్హత పరీక్షకు ఈ ఏడాది ఏకంగా 43,616 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. 2024లో 17,656 దరఖాస్తులు రా గా, 2023లో మరీ తక్కువగా 6,486 దరఖాస్తులే వచ్చా యి. కానీ 2024లో అత్యధిక మంది చిన్న వయసులో టీచర్ ఉద్యోగాలు సాధించడంతో ఈసారి అభ్యర్థుల నుంచి భారీ స్థాయిలో అర్జీలు వచ్చాయి. ఒకప్పుడు డీఈడీ కోర్సుకు ఫుల్ డిమాండ్ ఉండేది.2012 సమయంలోనే మేనేజ్‌మెంట్ సీటు ధర రూ.3 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు పలికేది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైమ రీ తరగతులకు బోధించాలంటే డీఎడ్ చేసి ఉండాల్సిందే. ఆపై తరగతులకు బోధించే స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు బీఎడ్ అర్హత ఉండాలి. కానీ, 2018లో ఎస్జీటీ పోస్టులకు డీఎడ్‌తోపాటు, బీఎడ్ అభ్యర్థులూ అర్హులేన ని జాతీయ ఉపాధ్యాయ మండలి ఆదేశాలు జారీ చేసింది.దీనికి తోడు డీఎస్సీ నోటిఫికేషన్లు రాకపోవడంతో డీఈడ్‌కు డిమాండ్ తగ్గింది. అయితే ఎస్జీటీ పోస్టులకు కేవలం డీఎడ్ అభ్యర్థులే అర్హులంటూ 2023లో సుప్రీంకోర్టు తీర్పునివ్వడం, గతేడాది నిర్వహించిన డీఎస్సీలో ఎస్జీటీ పోస్టులే ఎక్కువగా ఉండటం, ఒక్కో పోస్టుకు పోటీ పడుతున్న వారి సంఖ్య సైతం తక్కువగా ఉండటంతో ఈసారి ఈ కోర్సుకు మళ్లీ డిమాండ్ పెరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులతో వేసిన డీఎస్సీలో దాదాపు ఏడు వేల వరకు ఎస్జీటీ పోస్టులుంటే వాటికి పోటీ పడింది 60 వేల మంది అభ్యర్థులే. మొన్నటి డీఎస్సీలో దాదాపు 30 జిల్లాల్లో వందకు పైగా ఎస్జీటీ ఖాళీలున్నాయి. అదే ఎస్ఏ పోస్టులు మాత్రం సింగిల్ డిజిట్‌లోనే ఉన్నాయి. క్యాటగిరీ వారీగా వచ్చేసరికి ఎస్జీటీ పోస్టులకు ఒక్క పోస్టుకు నలుగురు, ఐదుగురు మా త్రమే పోటీ ఉండేది.కానీ, ఎస్ఏ పోస్టులకు మాత్రం అభ్యర్థుల మధ్య పోటీ ఉంటుంది. కొన్ని జిల్లాల్లో క్యాటగిరీల్లో ఎస్ఏ పోస్టులే లేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈక్రమంలోనే త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండటంతో డీఈఈసెట్ ఎంట్రెన్స్ రాసి డీఎడ్ చేసిఉంటే ఎస్జీటీ ఉద్యోగాన్ని సాధించవచ్చన్న ఆలోచనలో అభ్యర్థులున్నారు.

# గులాబీకి స్వామి భక్తి.. ఆ ఐపీఎస్‌లపై చర్చ

**వరంగల్ :** ఓరుగల్లు వేదికగా జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోందన్న టాక్ హస్తం పార్టీనేతల్లో విన్పిస్తోంది. అంచనాలకు మించి వచ్చిన జనం ఒక వైపు, సభ నిర్వహణ తీరు ప్రజా వ్యతిరేకతకు అద్దంపట్టే కాషన్ అని ఇంటలిజెన్స్ వర్గాలు ఇచ్చిన నివేదిక మరో వైపు ప్రభుత్వాన్ని అంతర్మథనంలో పడేసిందట.హస్తినలోని టెన్ జన్ పథ్ లో దీనిపైనే హాట్ హాట్ గా చర్చ జరుగుతోందట. వేగులు వెంట వెంటనే తెలంగాణ ఇన్ ఫోని రాహుల్ గాంధీ చెవిలో వేస్తున్నారట. దీంతో పార్టీ హైకమాండ్ ఒక్కసారిగా అలర్ట్ అయి గ్రౌండ్ రియాల్టీని తెలుసుకునేందుకు ఇంచార్జ్ లను రంగంలోకి దించిందట. ఇంకేముంది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశంతో పార్టీతో పాటు అన్ని సోర్స్ లు యాక్టివ్ అయి పోస్టు మార్టంలో పడ్డాయట.ఇందులో ఆసక్తికరంగా ఓ పోలీస్ అధికారి ఓవర్ యాక్షన్ తెరపైకి రావడంతో సర్కార్ వెంటనే రియాక్ట్ అయి రంగంలోకి దిగింది. ఔత్సాహిక అధికారులకు సడెన్ సర్ ప్రైజ్ లను గిఫ్ట్ గా ఇస్తోంది. గులాబీ రజతోత్సవ సభ అనుమతి వ్యవహారంలో సదరు అధికారి మౌఖిక ఆదేశం, గ్రీన్ సిగ్నల్ వల్లనే బీఆర్ఎస్ దూకుడుగా వ్యవహరించిందని భావించిన కాంగ్రెస్ అగ్గిమీద గుగ్గిలమవుతోంది. అందుకు ప్రస్తుతం పోలీస్ శాఖలో జరుగుతున్న పరిణామాలే అద్దం పడుతున్నాయన్న టాక్ విన్పిస్తోంది.సభా ప్రాంగణంలో జరిగిన పూడ్చివేతలు, భారీ ఎత్తున మొరం తవ్వకాలపై అధికార పార్టీ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యక్ష పోరాటానికే దిగారు. సహజ సిద్ధమైన పెద్దవాగు, దేవాదుల కాల్వల పూడ్చివేత, పొలాల్లో జరిగిన హద్దురాళ్ల తొలగింపుపై తీవ్రంగా స్పందించిన అధికార పార్టీ..హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య సహా ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్, మైన్స్ అండ్ జియాలజీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసింది. 1500 ఎకరాల పంట పొలాల్లో నిర్వహించే సభ నిర్వహణ విషయంలో ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్, విద్యుత్, మైన్స్ అండ్ జియాలజీ శాఖల ప్రమేయం లేకుండానే ఓ అధికారి ఓవర్ యాక్షన్ మూలంగా



జరగాల్సిన తతంగం అంతా జరిగిపోయిందని ప్రభుత్వం ఓ నిర్ధారణకు వచ్చిందట.గులాబీ సభపట్ల అత్యుత్సాహం ప్రదర్శించిన ఆ అధికారి అలా ఎందుకు చేశారన్న దానిపై ప్రభుత్వం కూపీ లాగిందట. అయిత తన చిరకాల వాంఛ నెరవేర్చిన మాజీల పట్ల స్వామి భక్తి చాటుకున్నారనే విషయం ప్రభుత్వానికి చాలా ఆలస్యంగా బోధ పడిందట. అందుకే బిఆర్ఎస్ మాజీలకు పరోక్ష సహకారం అందించారని ఇంటలిజెన్స్ నివేదిక బయటపెట్టింది. దీంతో స్వామిభక్తి చాటుకున్న సదరు అధికారికి సడెన్ సర్ ప్రైజ్ ఇచ్చిందనే చర్చ జరుగుతోంది.సదరు సార్వడు ట్రాక్ రికార్డు చూసిన ప్రభుత్వం సరైన సీట్లో కూర్చోబెట్టి సెటిల్ చేయాలనుకుందట. అందుకే ఏ శాఖ పేరు చెబితే హైదరాబాద్ లో రాజకీయ పక్షాలు ఒంటికాలిపై లేస్తున్నాయో అదేశాఖ కుర్చీలో సైలెంట్ గా కూర్చో బెట్టారట. ఆ అధికారికి అది తగిన పోస్టింగే అంటూ అటు పోలీస్ శాఖలోనూ, ఇటు ప్రజా ప్రతినిధుల్లోనూ చర్చ జరుగుతోంది.ఈ వ్యవహారంలో డబుల్ గేమ్ ఆడిన అధికారులందరికి ట్రాన్స్ ఫర్స్ గిఫ్ట్ ను సర్కార్ సైలెంట్ గా చేరవేస్తుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. సార్ చేసిన స్వామి భక్తి అన్ని శాఖల బాస్ ల సీట్ల కిందకు నీళ్లు తెస్తోందట. దీంతో ఆయా అధికారుల కాళ్ల కింద భూమి కదులుతోందనే ప్రచారం జరుగుతోంది. అలా ఒక్కో ట్రాన్స్ ఫర్ చాలా సైలెంట్ గా జరిగిపోతోందట. ఏ క్షణంలో ఎవరికి సర్కార్ నుంచి రిటన్ గిఫ్ట్ వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందట.మొత్తానికి ఒకే ఒక్కడు చేసిన స్వామిభక్తి పని?డిపార్ట్ మెంట్ మొత్తాన్ని షేక్ చేస్తోందట. మరోసారి ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే దాని రిజల్ట్ ఇలా ఉంటుందనే రేంజ్ లో సర్కార్ చాలా వ్యూహాత్మకంగా పావులు కదిపిందన్న చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతోంది.

# 25 మెట్రిక్ టన్నుల పండ్లు తిరస్కరణకు రీజనేంటీ

**ముంబై:** భారత మామిడిని అగ్రరాజ్యం అమెరికా తిరస్కరించడం చర్చనీయాంశంగా మారింది. అమెరికా నిర్ణయం వల్ల మన రైతులు భారీగా నష్టపోవాల్సి వచ్చింది. ఏకంగా 15 మామిడి షిప్ మెంట్లను తిరస్కరించడంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అసలు అమెరికా ఇలా ఎందుకు చేసింది? తప్పు ఎవరిది? అనేది హాట్ టాపిక్ గా మారింది. కాగా, అమెరికన్ ఇన్ స్పెక్టర్లు ప్రామాణిక తనిఖీ ప్రోటోకాల్‌ను పాటించడంలో విఫలమయ్యారని భారత్ ఆరోపించింది. ఈ విధానపరమైన లోపం వల్ల ఎగుమతిదా రులు మామిడి సరుకును అక్కడే ధ్వంసం చేయాల్సి వచ్చిందని, గణనీయమైన ఆర్థిక నష్టం కలిగిందని వాపోయింది.మామిడి పండ్లు త్వరగా పాడైపోయే స్వభావం, తిరిగి పంపే రవాణ ఖర్చు ఎక్కువగా ఉండటం వల్ల? అమెరికాలో తిరస్కరించబడిన పండ్లను అక్కడే నాశనం చేయాలని ఎగుమతిదారులు నిర్ణయించారు. ఫలితంగా రూ.4 కోట్లు నష్టం వాటిల్లిందని అంచనా. ముంబైలో మామిడి ఎగుమతులకు కీలకమైన ఇర్రేడియేషన్ సౌకర్యాలలో ఒకటైన మహారాష్ట్ర రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు దీనిపై స్పందించింది. "అమెరికా ఇన్ స్పెక్టర్లు తొందరపడ్డారు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారు. సంబంధిత ఏజెన్సీలతో ఈ విషయాన్ని చర్చించలేదు. అమెరికాలోని వారి సీనియర్ కార్యాలయాలకు నేరుగా నివేదించారు. ఫలితంగా 15 షిప్ మెంట్ల మామిడి పండ్లు తిరస్కరించబడ్డాయి" అని తెలిపింది.తిరస్కరించబడిన కన్ సైన్‌మెంట్లలో 10 మంది ఎగుమతిదారుల పంపిన 25 మెట్రిక్ టన్నుల మామిడి పండ్లు ఉన్నాయి. మే 8, 9 తేదీలలో సౌకర్యం వద్ద ఇర్రేడియేషన్ చేయబడ్డాయి. ప్రకారం, అమెరికాకి మామిడి ఎగుమతికి అవసరమైన క్లియరెన్స్ డాక్యుమెంట్, ఖఖఖ203 జారీ చేయడానికి ముందు ఇన్ స్పెక్టర్లు తమను సంప్రదించి ఉంటే ఈ సమస్య పరిష్కారం అయ్యేదని అభిప్రాయపడింది. లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా అమెరికాలోని ప్రధాన ఎంట్రీ పాయింట్ల వద్ద ఎగుమతులు నిలిచిపోయాయి. ఆ పండ్లు ఇర్రేడియేషన్ చేయబడ్డాయి. ఇర్రేడియషన్ అంటే.. తెగులు నిర్మూలన ప్రక్రియ. ముంబైలోని జూఆం నియమించిన ఇన్ స్పెక్టర్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరిగిందని వివరించారు. ఇర్రేడియేషన్ ఎక్స్‌పోజర్ స్థాయిలను ట్రాక్ చేయడానికి ఉపయోగించే డోసిమీటర్ రీడింగ్‌లను తనిఖీ ప్రక్రియలో ఫెసిలిటీ సిబ్బంది సరిగ్గా నమోదు చేయలేదని తెలుస్తోంది. తాత్కాలికంగా ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, ముంబై ఇర్రేడియేషన్ ఫెసిలిటీలో కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యాయి. మే 11 నుంచి 18 మధ్య, ముంబై ఫెసిలిటీ నుండి మామిడి ఎగుమతులు తిరిగి పుంజుకున్నాయి. 53,072 బాక్స్‌లు ? 185.75 మెట్రిక్ టన్నులకు సమానం. 39 కన్ సైన్‌మెంట్‌లలో అమెరికాకు రవాణ చేయబడ్డాయని ఓూంఃః నివేదించింది.భారత్ ప్రస్తుతం అమెరికాకు మామిడి పండ్లను ఎగుమతి చేయడానికి 3 యుఎస్‌డిఎ-ఆమోదించిన ఇర్రేడియేషన్ ఫెసిలిటీలను ఉపయోగిస్తోంది. అవి ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్‌లో ఉన్నాయి.ఇటీవలి ఎదురుదెబ్బ తగిలినా.. అమెరికాకు భారత మామిడి ఎగుమతులు వేగంగా జరుగుతున్నాయి. ఈజ24లో ఎగుమతి విలువ 130 శాతం పెరిగి 10 మిలియన్ డాలర్లకు చేరుకుంది. గత సంవత్సరం ఇది 4.36 మిలియన్ డాలర్లు. అల్ఫోన్సో, కేసర్, బంగనపల్లి, హిమాయత్ వంటి మామిడి రకాలు ఇప్పటికే అమెరికాలో మార్కెట్ యాక్సెస్‌ను పొందాయి.

# ఇక మొదలెడదామా.. 'ఉస్తాద్ భగత్‌సింగ్' అప్‌డేట్..

ఇంటర్నెట్‌డెస్క్: పవన్ కల్యాణ్ అభిమానులు ఎదురుచూస్తున్న సినిమాల్లో 'ఉస్తాద్ భగత్‌సింగ్' ఒకటి. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఆసక్తి కనబరుస్తున్నారు. తాజాగా వారికి గుడ్‌న్యూస్ చెప్పింది టీమ్. త్వరలోనే దీని షూటింగ్ పునఃప్రారంభం కానున్నట్లు తెలిపింది. "పవన్‌కు సంబంధించిన బెస్ట్ పాత్రను సెలబ్రేట్ చేసుకోవడానికి సిద్ధం కండి. ఉస్తాద్ భగత్‌సింగ్' చాలా సంవత్సరాలు గుర్తుండిపోయే చిత్రం. త్వరలోనే కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. మరిన్ని అప్‌డేట్స్ కోసం వేచి ఉండండి" అంటూ పోస్టర్ విడుదల చేసింది. పవన్ కల్యాణ్‌కు సంబంధించిన సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు అర్థం వచ్చేలా ఆ పోస్టర్‌ను డిజైన్ చేశారు. దీన్ని షేర్ చేసిన హరీశ్ శంకర్.. 'ఇక మొదలెడదాం..' అని క్యాప్షన్ పెట్టారు. పవన్‌కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండడంతో కొన్ని నెలలు సినిమా షూటింగ్‌లకు విరామం ఇచ్చారు. ఇటీవలే తిరిగి షూటింగ్‌లలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలోనే తాజాగా 'హరిహర వీరమల్లు'ను పూర్తి చేశారు. ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్' సెట్స్‌లో అడుగుపెట్టనున్నారు. దీంతో ఆయన అభిమానులు సంబర పడుతున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ కల్యాణ్ – హరీశ్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల నటిస్తున్నారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.







# జాన్వీని విపరీతంగా ట్రోల్ చేశారు కానీ..: దర్శకుడు వ్యాఖ్యలు

జాన్వీ కపూర్ ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వంలో ఇది రూపుదిద్దుకుంది. ఈ చిత్రాన్ని ఉద్దేశించి తాజాగా దర్శకుడు నీరజ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. జాన్వీకపూర్ ఇప్పటివరకు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. సినిమా విడుదలయ్యాక ఆమెకు ఎంతో గుర్తింపు వస్తుందన్నారు. సినిమా కోసం ఆమె ఎంతో కష్టపడిందని చెప్పారు. "జాన్వీకపూర్ ఇప్పటివరకూ ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. ఆమె నటనను ఉద్దేశించి చాలామంది ట్రోల్స్ చేశారు. కానీ, ఈ సినిమా విడుదలయ్యాక ప్రేక్షకులు ఆమెను ఎంతగానో ప్రశంసిస్తారు. ఆమెలోని నిజమైన నటిని గుర్తిస్తారు. ఆమె సామర్థ్యాన్ని తెలుసుకుంటారు" అని నీరజ్ తెలిపారు. "ఈ సినిమా కోసం జాన్వీకపూర్‌ను ఎంచుకోవాలని ముందునుంచే అనుకున్నాను. ఆమెకు కథ చెప్పగానే ఎంతో నచ్చేసింది. మా టీమ్‌లో భాగమయ్యేందుకు అంగీకరించింది. అయితే, ఇదొక సీరియస్ స్టోరీ. సామాజిక–రాజకీయ నేపథ్యంలో రూపొందిన ఈ కథపై మరింత పట్టు రావడం కోసం అంబేడ్కర్ రచించిన 'ది యానిహిలేషన్ ఆఫ్ కాస్ట్' పుస్తకాన్ని ఆమెకు అందించాను. కథను పూర్తిగా అర్థం చేసుకున్న ఆమె పాత్రలో ఒదిగిపోయింది" అని ఆయన వెల్లడించారు. ఇదే ఇంటర్వ్యూలో పాల్గొన్న చిత్ర నిర్మాత కరణ్ జోహార్ (%ఖుతీఖఅ జీశీష్ణుతీ%) జాన్వీకపూర్ కెరీర్ గురించి మాట్లాడారు. ఆమె ఎదుగుదల చూస్తుంటే తనకు ఒక థెరపీలా ఉందని వెల్లడించారు. జాన్వీకపూర్, ఇషాన్ కలిసి నటించిన రెండో చిత్రమిది. వీరిద్దరి కాంబోలో వచ్చిన తొలి చిత్రం 'ధడక్'. 'హోమ్‌బౌండ్' విషయానికి వస్తే.. సామాజిక – రాజకీయ నేపథ్యంలో ఈ సినిమా సిద్ధమైంది. ఓ మారుమూల గ్రామానికి చెందిన ఇద్దరు స్నేహితులు.. సమాజంలో గౌరవ మర్యాదలను పొందడం కోసం పోలీసు ఉద్యోగాన్ని సాధించాలనుకుంటారు. ఈక్రమంలోనే వారికి ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. సమస్యల వల్ల వారి మధ్య అనుబంధం దెబ్బతింటుంది. చివరకు వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించగలిగారా? లేదా? అనేది ఈ సినిమా కథ. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించగా.. 9 నిమిషాల పాటు స్టాండింగ్ ఒవేషన్ దక్కించుకుంది.

# ఆంటీ పాత్రలు చేయడంలో తప్పేముంది?

### 'డబ్బా రోల్స్' వివాదంపై స్పందించిన సిమ్రాన్



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ సిమ్రాన్ ఇటీవల చేసిన 'డబ్బా రోల్స్' వ్యాఖ్యలు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. దీనిపై తాజాగా ఆమె మరోసారి స్పందించారు. తాను ఏ నటిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదని.. కానీ తనతో ఒక నటి చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయని సిమ్రాన్ తెలిపారు. ఒక అవార్డు వేడుకలో సిమ్రాన్ మాట్లాడుతూ, తాను ఇటీవల ఒక సినిమా చూసి తన సహనటికి మెసేజ్ చేశానని, అందులో ఆమె నటన బాగుందని మెచ్చుకుంటూ మెసేజ్ పంపించానని చెప్పారు. అయితే దానికి ఆ నటి, "ఆంటీ రోల్స్ చేయడం కంటే ఇది ఎంతో బెటర్" అని సమాధానం ఇచ్చిందని సిమ్రాన్ తెలిపారు. ఈ మాటలు తనను బాధించాయని, పనికిమాలిన 'డబ్బా రోల్స్'లో నటించడం కంటే ఆంటీ లేదా 25 ఏళ్ల కూతురికి తల్లి పాత్రలు చేయడం ఎంతో బెటర్ అని సిమ్రాన్ వ్యాఖ్యానించారు.

సిమ్రాన్ చేసిన 'డబ్బా రోల్స్' వ్యాఖ్యలు జ్యోతికను ఉద్దేశించే చేశారని కొందరు నెటిజన్లు కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వ్యాఖ్యలపై మరోసారి స్పందించిన సిమ్రాన్ నటి పేరును మాత్రం బయటపెట్టలేదు. సిమ్రాన్ స్పందిస్తూ, తన కోస్టార్ చేసిన కామెంట్స్ తనను ఎంతగానో బాధించాయని, ఆ బాధతోనే అవార్డుల కార్యక్రమంలో తనకు అనిపించింది చెప్పానని తెలిపారు. కెరీర్ ప్రారంభం నుంచే అప్పుడప్పుడు ఆంటీ రోల్స్ లో నటిస్తూ వచ్చానని, ఆ రోల్స్ చేయడం తనకూ ఇష్టమేనని, ఆ పాత్రల్లో నటించడంలో తప్పేముందని ప్రశ్నించారు. "నేను నా 25వ ఏటనే 'కన్నతిల్ ముతమిట్టాల్' సినిమాలో తల్లి పాత్ర చేశాను. అలాంటి పాత్రలు చేయడం నాకు చాలా ఆనందాన్నిచ్చింది. పనికిమాలిన పాత్రలు చేయకుండా, మనకు నమ్మకం ఉన్న పాత్రలు చేయాలి. ఏ పని చేసినా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి" అని సిమ్రాన్ అన్నారు. అంతేకాకుండా, సినీ పరిశ్రమలో హీరోయిన్లు ఎప్పటికీ ఒకరికొకరు స్నేహితులు కాలేరని, తనకు ఎదురైన అనుభవంతో అది మరోసారి రుజువైందని ఆమె పేర్కొన్నారు. స్నేహితులు అనుకున్నవారు కూడా కొన్ని సందర్భాల్లో తమ వ్యాఖ్యలతో బాధపెడతారని తెలిపారు. అవార్డుల కార్యక్రమంలో తాను మాట్లాడిన తర్వాత ఆ నటి తనకు మళ్లీ ఫోన్ చేసిందని, అయితే అంతకుముందు ఉన్న బంధం ఇప్పుడు లేదని సిమ్రాన్ స్పష్టం చేశారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.